శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం.....!

అమరావతి, సంపుటి : 01, సంచిక : 199, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (9491020055) ఆదివారం - 29 - సెప్టెంబర్ - 2024

'ఇకపై లా కోర్సులు చదవాలంటే క్రిమినల్ బ్యాగ్‌గ్రౌండ్ తనిఖీ తప్పనిసరి..'

ఈ మేరకు దేశంలో న్యాయవిద్య అందించే విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు ఆదేశాలు జారీచేసింది

తరగతి గదులు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి

తిరుమల లడ్డూ వివాదం వేళ ప్రయాగ్ రాజ్‌లోని ఆలయాలు అనూహ్య నిర్ణయం

అమరావతి : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వ్యవ హారం దేశవ్యాప్తంగా చర్చనీ యాంశమైన విషయం తెలి సిందే. నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందని నిర్ధారణ కావడం తో హిందూ సమాజం, ధార్మిక సంస్థలు తీవ్ర ఆగ్ర హాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

అమెరికాలో ఆలయ గోడలపై విద్వేష రాతలు

హిందువులు తిరిగి వెళ్లిపోవాలంటూ హెచ్చరికలు

మోదీ హిట్లర్, టెర్రరిస్ట్ అంటూ గోడలపై రాసిన దుండగులు

ఆందోళనల్లో ఇండియన్ అమెరికన్లు.. దర్యాప్తు జరుపుతున్న పోలీసులు

గడిచిన పది రోజుల్లో ఇది రెండో ఘటన

ఢిల్లీ: అమెరికాలోని ఆలయ గోడలపై హిందూ విద్వేష రాతలు దర్శన మిచ్చాయి.. కాలిఫోర్నియాలోని స్వామినారాయణ్ మందిర్ వద్ద మిగతా..2లో

ఆ దేశాలపై అణుదాడి చేస్తాం..



మాస్కో: అణ్వాయుధాల వాడకం విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొత్త సిద్ధాంతాన్ని ప్రక టించారు. ఏ సమయంలో ఎప్పు డు, ఎందుకు అణ్వా యు ధం వాడ ఎతామో ఆయన స్పష్టం చేశారు. మిగతా..2లో

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...

దసరా నాటికి కమిటీల ఏర్పాటు..!

- నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సీఎం
- అర్హులైనవారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి
- పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం అధికారులను దిశానిర్దేశం

హైదరాబాద్ : ఇళ్లు లేనివారికి రేవంత్ రెడ్డి సర్కార్ మరో నిర్ణయం తీసుకుంది. లబ్దిదారుల ఎంపికకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

అలాగే నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ

సందర్భంగా.. దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు



2లో

పవన్ దీక్షా దక్షతలను ఎందుకు ప్రశ్నిస్తున్నారు

- పవన్ మార్క్ పాలిటిక్స్ ఆ విధంగానే
- హైలెట్ అవుతూ వచ్చింది
- తిరుపతి లడ్డూ అపవిత్రం అయింది అని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష
- టీడీపీ కూటమి ప్రభుత్వానికి బాసటగా నిలిచి ఉప ముఖ్యమంత్రిగా కొలువు తీరారు
- ప్రాయశ్చిత్త దీక్ష సాధారణంగా ఎవరు చేసుకుంటారు అంటే తప్పు చేసిన వారు
- తన హక్కులను బాధ్యతలను పూర్తి స్థాయిలో డిశ్చార్జి చేస్తేనే సమస్యలకు పరిష్కారం

అమరావతి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి ఆయన రాజకీయం గురించి తెలియని వారు లేరు. ఆయన గత పదేళ్ళుగా రాజకీయాల్లో చురుకుగా ఉంటూ వస్తున్నారు. ఆయన దూకుడుతో కూడిన రాజకీయం చేస్తారు. అగ్గెస్సివ్ మోడ్ లో మాట్లాడుతారు. ఆయన ప్రసంగాలు ఆవేశ పూరితంగా ఉంటాయి. ఇవన్నీ అందరికీ తెలిసిందే. అత్యధికులు వాటిని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. పవన్ మార్క్ పాలిటిక్స్ ఆ విధంగానే హైలెట్ అవుతూ వచ్చింది. అయితే పవన్ పదేళ్ళ పాటు సుదీర్ఘమైన పోరాటం చేసిన తరువాత అధికారం అందుకున్నారు. ఆయన టీడీపీ కూటమి ప్రభుత్వానికి బాసటగా నిలిచి ఉప ముఖ్యమంత్రిగా కొలువు తీరారు. అధికారంలో ఉంటూ దాదాపుగా నాలుగు నెలల పాలన పూర్తి చేశారు. అయితే పవన్ కళ్యాణ్ గతంలో చేసిన దూకుడు రాజకీయం ఇపుడు మాత్రమే ప్రశ్నించబడుతోంది.

3 పార్టీల పోటాపోటీ.. 40 మంది ఎమ్మెల్యేలు..
తెలంగాణలో మరో ఎన్నిక..

టికెట్ కోసం పార్టీల్లోనే నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది

ఇదంతా కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ గురించి

నాలుగు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంకా నోటిఫికేషన్ కూడా రాలేదు

సంబంధం లేనివారూ రంగంలోకి దిగనుండడంతో ఎమ్మెల్సీ ఎన్నిక పార్టీలు-సామాన్యులు అన్నట్లుగా మారింది

హైదరాబాద్: గత ఏడాది నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు.. ఆపై మే నెలలో లోక్ సభ ఎన్నికలు.. ఓ ఎమ్మెల్సీ, అసెంబ్లీ ఉప ఎన్నికలు.. ఇలా దాదాపు సుదీర్ఘ సమయం ఎన్నికల కోలాహలం నెలకొంది

మరికొన్ని రోజుల్లో జరగనున్న ఎన్నిక ఆసక్తి రేపుతోంది



2లో..

తెలంగాణ. ఇంకా స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, పంచాయతీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, వీటి మధ్యనే మరో ఎన్నిక కూడా వస్తోంది. అక్కడ పోటీ తీవ్రంగా ఉంది. కారణం.. గత ఏడాది అధికారం చేతులు మారడం. అధికారంలోకి వచ్చిన

మీడియా ప్రతినిధులపై కర్ణాటక సీఎం అసహనం

ముడా స్కాంలో సిద్ధరామయ్యపై ఆరోపణలు

సీఎంను విచారించేందుకు గవర్నర్ అనుమతి

గవర్నర్ అనుమతివ్వడం చట్టబద్ధమేనన్న హైకోర్టు

సిద్ధూ రాజీనామా చేయాలని బీజేపీ, జేడీఎస్ డిమాండ్

ఢిల్లీ :కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీడియాపై సహనం కోల్పోయారు.

జగన్ క్రిస్టియన్.. తిరుమలలో డిక్లరేషన్ పై సంగతకం చేయాల్సిందే: రఘురామకృష్ణరాజు

2లో

- తిరుమలలో అన్యమతస్తులు రూల్స్ పాటించాల్సిందేనన్న రఘురాజు
- శ్రీవారి పట్ల విశ్వాసం ఉందని జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని వ్యాఖ్య
- పాప పరిహారం కోసం జగన్ ను స్వామివారు తిరుమలకు పిలిచారన్న రఘురాజు

అమరావతి : వైసీపీ అధినేత జగన్ ఈ నెల 28న తిరుమలకు వెళ్తున్న సంగతి తెలిసిందే. 28న ఆయన అలిపిరి నడక దారిలో మిగతా..2లో

హైడ్రా బాధితులకు అండగా ఉంటాం...
అక్కడకు రండి: కేటీఆర్

హైదరాబాద్ : హైడ్రా బాధితులకు తాము అండగా ఉంటామని, ఎవరికైనా ఏమైనా సమస్య వస్తే హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ఆఫీస్... తెలంగాణ భవన్‌కు రావాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూ చించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా బాధితు లందరికీ తప్పకుండా తమ పార్టీ, తమ పార్టీ

న్యాయ విభాగం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. తమ పార్టీ కార్యాలయం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10, రోడ్డు నెంబర్ 12 మధ్యలో ఉం టుందని, బాధితులు అక్కడికి రావొచ్చని సూచిం చారు. అక్కడ తమ న్యాయవిభాగం సహకారం అంది స్తుందన్నారు. మిగతా..2లో

- హైడ్రా బాధితులకు బీఆర్ఎస్, పార్టీ న్యాయవిభాగం అండగా ఉంటుందన్న కేటీఆర్
- బాధితులు బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయానికి రావాలని సూచన
- చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించాలని న్యాయస్థానం ద్వారానే ప్రభుత్వానికి చెప్పిస్తాం
- లేదంటే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కలవాలన్న కేటీఆర్

కొత్త మద్యం షాపులు వారికే, మార్గదర్శకాలు - ఫీజు ఖరారు..!!



2లో

- రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీ శాఖ కసరత్తు
- ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్‌శాఖ సిద్ధమవుతోంది
- రాష్ట్రంలో మొత్తం 3,736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల

అమరావతి: ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ కు రంగం సిద్దమైంది. మిగతా..2లో

పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం



రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి

మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటలో సాగుతుందని ఆశాభావం వ్యక్తం

రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూశాం

హైదరాబాద్ : గత ప్రభుత్వంలో విధ్వంసమైన తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని మిగతా..2లో

పవన్ దీక్షా దక్షతలను ఎందుకు ప్రశ్నిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

అలా ఎందుకు జరుగుతోంది అన్నదే ఇక్కడ చర్చ. ఉదాహరణకు తీసుకుంటే తిరుపతి లడ్డూ అపవిత్రం అయింది అని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. అది ఇపుడు విమర్శల పాలు అవుతోంది. పవన్ కి దీక్షలు చేసే స్వేచ్ఛ లేదా అంటే లేకేమి ఆయన బ్రహ్మాండంగా చేయవచ్చు అన్న సమాధానమూ వస్తుంది. అయితే పవన్ ఇపుడు ఉన్న పరిస్థితి ఆయన ఉన్న పొజిషన్ చూసిన వారు మాత్రం దానిని తప్పు పడుతున్నారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారు. పవన్ కళ్యాణ్ ముందు ఏదైనా సమస్య వస్తే ఆయన దానిని అధికారిక స్థాయిలో పరిష్కరించగలిగే స్థితిలో ఉన్నారు. అధికార మంత్ర దండం ఆయన చేతిలో ఉంది. చట్టం ఆయన దగ్గర ఉంది. మరి ఇన్ని ఉంచుకుని ఆయన సామాన్యుల మాదిరిగా ఇంకా చెప్పాలీ అంటే విపక్ష పాత్రలోకి వెళ్ళి ఎందుకు ఆందోళన బాటలు పడుతున్నారు అన్నదే ప్రశ్న. ప్రాయశ్చిత్త దీక్ష సాధారణంగా ఎవరు చేసుకుంటారు అంటే తప్పు చేసిన వారు. మరి పవన్ ఏ తప్పు చేశారని ఈ దీక్ష అంటే జవాబు లేదు. ఆయన అధికారంలో ఉండగా తప్పు జరిగితే శాఖాపరమైన విచారణ జరిపించి దానికి సరైన పరిష్కారం కనుగొనాలి. అదే రాజధర్మం. అదే ప్రజలు కూడా ఆశించేది. ఇక ఆయన అధికారంలో లేని టైం లో గత ప్రభుత్వం లో తప్పులు జరిగాయి అంటే ఆ విషయంలోనూ ఒక సమగ్రమైన విచారణ జరిపించాలి. బాధ్యులను వెతికి పట్టుకోవాలి. ఒక వేళ ప్రాయశ్చిత్తం అంటూ చేస్తే ఆ తప్పులు చేసిన వారే చేయాలి. మరి పవన్ ఎందుకు ఈ దీక్షలు చేస్తున్నారు అన్నదే అర్ధం కావడం లేదు అని అంటున్నారు. పైగా ఆయన రాజ్యాంగ పదవిలో ఉన్నారు అంటే సర్వ మతాలు సమానం అని చాటి చెప్పే పొజిషన్ లో ఉన్నారు అని చెప్పాలి. ఆయన ముందు ఏ మతం సమస్య అయినా ఏ వర్గం సమస్య అయినా వచ్చినా దానికి ఒకే విధంగా రాజ్యాంగంలో సూచించిన మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలా కాకుండా ఆయన ప్రాయశ్చిత్తం దీక్షలు అంటూ చేయడం అంటే అది ఒక విధంగా పలాయనవాదం కాదా అన్న చర్చ కూడా లేవనెత్తుతున్నారు. అన్నింటికీ మించి పవన్ తాను అధికారంలో ఉన్నాను అన్న దాన్ని విస్మరిస్తున్నారా అన్న చర్చ కూడా వస్తోంది. అందుకే పవన్ దీక్షా దక్షత్లా మీద ఇపుడు ప్రశ్నలు సందేహాలు వ్యక్తం చేసేవారు బాగా అధికం అవుతున్నారు. ఇక్కడ మరో విషయం కూడా ఉంది. అధికారంలో ఉన్న వారు ఆరోపణలు చేయకూడదు, అనుమానాలు అంతకంటే వ్యక్తం చేయకూడదు, వారు ఫుల్ పవర్స్ కలిగి ఉన్నారు కాబట్టి అలా వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో వారు పరిష్కరించగలిగి ఉండాలి. కానీ అపోవడం లా జరగకవల్లనే ఇపుడు ఈ రకమైన చర్చ సాగుతోంది. రాష్ట్రంలో చూస్తే లడ్డూ ప్రసాదాలలో కల్తీ విషయంజరిగింది అన్నది ఒక ఆరోపణ. దానిని చేసిన వారు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వారు. దాని మీద బిగ్గరగా మాట్లాడుతున్న వారు ఉప ముఖ్యమంత్రి సహా కీలక నేతలు. అయితే అధికారంలో ఉన్న వారు ఆరోపణల నిగ్గు తేల్చాలి కానీ విమర్శలు ప్రతి విమర్శలతో రాజకీయం చేయడమేంటి అన్నదే ఇపుడు హాట్ డిబేట్ గా ఉంది. ఏది ఏమైనా పవన్ వ్యక్తిగత స్థాయిలో దీక్షలు చేసుకోవచ్చు కానీ ఆయన డిప్యూటీ సీఎం గా కూడా రాజ్యాంగం ప్రసాదించిన తన హక్కులను బాధ్యతలను పూర్తి స్థాయిలో డిశ్చార్జి చేస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని అంటున్నారు.

3 పార్టీల పోటాపోటీ.. 40 మంది ఎమ్మెల్యేలు.. తెలంగాణలో మరో ఎన్నిక..

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీకి సిటింగ్ స్థానం కావడం.మూడు పార్టీలకూ ప్రతిష్ఠాత్మకం తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడూ గట్టిగా తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మరికొన్ని రోజుల్లో జరగనున్న ఎన్నిక ఆసక్తి రేపుతోంది. కానీ, ఇదేమీ లోక్ సభ, శాసన సభ ఎన్నిక కాదు.. చట్టసభ అయిన శాసన మండలి స్థానం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక. దీని టికెట్ కోసం పార్టీల్లోనే నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇదంతా కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ గురించి. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 40 అసెంబ్లీ సీట్లున్నాయి. కరీంనగర్ ఎమ్మెల్సీ సీటు కాంగ్రెస్ సిటింగ్ స్థానం. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడిపోకూడదని భావిస్తోంది. ఇక బీఆర్ఎస్ కు ఉత్తర తెలంగాణ ఆయువుపట్టు. అలాంటిచోట ఎమ్మెల్సీ కూడా ఓడితే పెద్ద దెబ్బనే. గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై పట్టభద్రుల్లో వ్యతిరేకత ఉందని ప్రచారం చేయొచ్చు. మరోవైపు బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహించేది కరీంనగర్ నుంచే. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ లలో ఆ పార్టీ ఎంపీలే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై యువతలో మంచి అభిప్రాయం ఉందని చాటేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలో గెలవడం చాలా కీలకం. నాలుగు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంకా నోటిఫికేషన్ కూడా రాలేదు. కానీ, ఇప్పటినుంచే ప్రచారం మొదలైంది. తమ అభ్యర్థిత్వాన్ని బలపరచాలంటూ గ్రాడ్యుయేట్లను కోరుతున్నారు వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు పార్టీ నుంచి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతకాలం పార్టీలను అంటీముట్టనట్లుగా ఉన్న నాయకులు కూడా పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పార్టీలతో సంబంధం లేనివారూ రంగంలోకి దిగనుండడంతో ఎమ్మెల్సీ ఎన్నిక పార్టీలు-సామాన్యులు అన్నట్లుగా మారింది. కాంగ్రెస్‌లో పెరిగిన పోటీ ఇది కాంగ్రెస్ సీటు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెలుచుకున్న సీటును అధికారంలోకి వచ్చాక చేజార్చుకుంటే రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుంది. ఇక తమ కంచుకోటలో తిరిగి సత్తా చాటాలని బీఆర్ఎస్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఓసారి స్వామిగౌడ్ గెలవగా, 2019 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజయం సాధించారు. జీవన్ రెడ్డితో పాటు ఇప్పుడు వెలిచాల రాజేందర్ రావు, మేనేని రోహితరావు, ప్రణవ్ బాబు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నరేందర్ రెడ్డి సొంతంగా అయినా పోటీకి సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకుడికి కాంగ్రెస్ టికెట్ నిరాకరిస్తుందా? మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో ఆయనను ఎంపీగానూ పోటీకి నిలిపింది. జీవన్ రెడ్డి పోటీ చేస్తారా లేదా అన్నది కూడా ఆసక్తికరమే. బీఆర్ఎస్ నుంచి యాదగిరి శేఖర్ రావు గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కూడా పోటీలో ఉన్నారు. 4 ఎంపీలు.. ఒక ఎమ్మెల్సీ.. నాలుగు ఉమ్మడి జిల్లా కేంద్రాల ఎంపీలూ బీజేపీ వారే. అందుకని ఆ పార్టీ నుంచి పోటీ తీవ్రంగా కనిపిస్తోంది. పాలసాని సుగుణాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాణి రుద్రమ, జగిత్యాల జిల్లా నుంచి మాజీ మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి.ఎన్ రావు కూడా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల కాక పెరిగేనాటికి పరిస్థితులు ఇంకా మారవచ్చు. ఒక పార్టీ నుంచి టికెట్ రానివారు రెబల్ గా బరిలోకి దిగొచ్చు? చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

‘ఇకపై లా కోర్సులు చదవాలంటే క్రిమినల్ బ్యాగ్‌గ్రౌండ్ తనిఖీ తప్పనిసరి..’

హైదరాబాద్,: బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తాజాగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. న్యాయవాద వృత్తిలో పారదర్శకత, నైతిక ప్రమాణాలను పెంపొందించాలనే లక్ష్యంతో అనేక కొత్త నియంత్రణ చర్యలను తీసుకొచ్చింది. న్యాయ కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో సహా అన్ని లీగల్ ఎడ్యుకేషన్ కేంద్రాలకు వర్తిస్తాయని ప్రకటించింది. న్యాయ విద్య, ఉద్యోగాల్లో చేరే వారికి తప్పనిసరిగా క్రిమినల్ బ్యాగ్ గ్రౌండ్ చెక్ చేయాలని బీసీఐ స్పష్టం చేసింది. న్యాయవిద్య కోర్సుల్లో అభ్యర్థులకు మార్కుల మెమో, పట్టా ఇచ్చేముందు వారి పూర్వాపరాలను పరిశీలించాలని, నేరచరిత్ర ఉంటే తమ అనుమతి పొందిన తర్వాతే పట్టా ఇవ్వాలనే కఠిన నిబంధన విధించింది. ఈ మేరకు దేశంలో న్యాయవిద్య అందించే విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు ఆదేశాలు జారీచేసింది. లా కోర్సులు అభ్యసించే విద్యార్థులకు నేరచరిత్ర ఉండరాదని, అందుకే క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ చెకింగ్‌సిస్టమ్ (సీబీసీఎస్)ను అమలు చేస్తున్నట్లు పేర్కొంది. మార్కుల ధ్రువపత్రాలు, డిగ్రీ పట్టాలు జారీచేసే ముందు విద్యార్థుల నేరచరిత్రను తప్పని సరిగా పరిగణనలోకి తీసుకోవాలని, ప్రస్తుత ఎఫ్ఐఆర్, నేరంపై కేసు, శిక్ష తదితర వివరాలను వెల్లడించాలని స్పష్టం చేసింది. ఒకవేళ నేరచరిత్ర ఉంటే వివరాలను బీసీఐకి పంపించి, వారి నుంచి అనుమతి వచ్చాకే విద్యార్థులకు పట్టాలు అందించాలని పేర్కొంది. ఆయా నిబంధనలపై విద్యార్థులంతా హామీపత్రం కూడా సమర్పించాలంది. న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వ్యక్తులు క్లీన్ క్రిమినల్ రికార్డును కలిగి ఉండేలనే లక్ష్యంతో ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు పేర్కొంది.

బీసీఐ జారీ చేసిన కీలక ఆదేశాలు ఇవే.. :- విద్యార్థుల హాజరును పర్యవేక్షించేందుకు ప్రతి లా కాలేజీ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలి. తరగతి గదులు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. లీగల్ ఎడ్యుకేషన్-2008 నిబంధనల ప్రకారం.. ఎల్ఎల్‌బీలో చేరేముందు విద్యార్థులు తప్పనిసరిగా ఇతర రెగ్యులర్ కోర్సులు చదవడం లేదని హామీపత్రం ఇవ్వాలి. ఈ నిబంధన ప్రకారం ఏకకాలంలో మరొక డిగ్రీని అభ్యసించడం నేరం. అంతేకాకుండా విద్యార్థులు అభ్యసిస్తున్న ఎల్ఎల్‌బి కోర్సుపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించడానికి దోహదపడుతుంది. ఒకవేళ ఎవరైనా ఏక కాలంలో మరో కోర్సు చదువుతున్నట్లు తేలితే వారి డిగ్రీ రద్దు అవుతుంది. తమ యాజమాన్యాల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రం (ఎన్‌వోసీ) ఇస్తే మినహా.. ఎల్ఎల్‌బీ విద్యార్థులు తాము ప్రస్తుతం ఉద్యోగం చేయడం లేదని వెల్లడించాలి. అలాగే ఎల్ఎల్‌బీ విద్యార్థులు తమ ఉద్యోగ స్థితిని కూడా తెలియజేయాలి. %ూాదీ% ప్రోగ్రామ్‌లో ఎటువంటి హోదాలో ఉద్యోగం చేయకూడదు.

తిరుమల లడ్డూ వివాదం వేళ ప్రయాగ్ రాజ్‌లోని ఆలయాలు అనూహ్య నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారం నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న ఆలయాల పాలకులు కీలకమైన ప్రకటన చేశారు. ప్రసాదంగా స్వీట్లు, ప్రాసెస్ చేసిన ఇతర ఆహార పదార్థాలను భక్తులు తీసుకురావొద్దంటూ నిషేధం విధించారు. స్వీట్లకు బదులుగా కొబ్బరికాయలు, పండ్లు సమర్పించాలని సూచించారు. ఈ ఆంక్షలు విధించిన ఆలయాల జాబితాలో ఆలోప్ శంకరీ దేవి, బడే హనుమాన్, మంకమేశ్వర్‌తో పాటు నగరంలోని అనేక ప్రముఖ దేవాలయాలు ఉన్నాయి.

పూజారులు ఏమన్నారంటే..

భక్తులు స్వీట్లు సమర్పించకుండా విధించిన నిషేధంపై ప్రయాగ్‌రాజ్‌లోని ప్రఖ్యాత లలితా దేవి ఆలయ ప్రధాన అర్చకుడు శివ్ మురత్ మిశ్రా మాట్లాడారు. మంగళవారం జరిగిన ఆలయ నిర్వాహకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆలయంలో కొలువై ఉన్న అమ్మవారికి స్వీట్లను ప్రసాదంగా ఇవ్వకూడదని నిర్ణయించామని, అయితే భక్తులు కొబ్బరికాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్, యాలకులు వంటి వాటిని సమర్పించవచ్చునని సూచించారు. ఇక భక్తులకు స్వచ్ఛమైన స్వీట్లు అందుబాటులో ఉండేలా ఆలయ ప్రాంగణంలో దుకాణాలను తెరిచే యోచన చేస్తున్నట్టు వివరించారు. తిరుపతి వివాదం నేపథ్యంలో మంకమేశ్వరాలయానికి బయట నుంచి భక్తులు తీసుకొచ్చే మిఠాయి ప్రసాదాలపై నిషేధం విధించాలని నిర్ణయించినట్టు ఆలోప్ శాంకరీ దేవి ఆలయ ప్రధాన పోషకుడు, శ్రీ పంచాయతీ అఖారా మహానిర్వాణి కార్యదర్శి యమునా పురి మహారాజ్ తెలిపారు. ఇక ఆలయంలో వెలుపల దుకాణాల్లో లభించే లడ్డూను పరీక్షించాలంటూ జిల్లా మేజిస్ట్రేట్‌కు లేఖ రాసినట్టు వివరించారు.

అమెరికాలో ఆలయ గోడలపై విద్వేష రాతలు

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటన చోటుచేసుకుంది. ఆలయ గోడలను పాక్షికంగా ధ్వంసం చేసిన దుండగులు.. హిందువులంతా వెనక్కి వెళ్లిపోవాలంటూ గోడపై పెయింట్ తో రాశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ లు టెర్రరిస్టులని, మోదీ హిట్లర్ అని గోడలపై రాశారు. ఈ ఘటనతో శాక్రిమెంటోలోని హిందువులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. హిందూ విద్వేష రాతలపై ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శాక్రిమెంటో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశోధన చేపట్టారు. ఆలయ సిబ్బంది ఫిర్యాదుతో కేసు దర్యాప్తు ప్రారంభించారు. గడిచిన పది రోజులలో ఈ తరహా ఘటన చోటుచేసుకోవడం ఇది రెండవ సారి కావడం గమనార్హం. ఇటీవల న్యూయార్క్ లోని స్వామినారాయణ్ మందిర్ వద్ద కూడా దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారు. కాగా, ఈ విద్వేష రాతలకు సంబంధించిన ఫొటోలను స్వామి నారాయణ్ మందిర్ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ.. మహంత్ స్వామి మహారాజ్ బోధనలు గుర్తుచేసుకుంటూ విద్వేషాన్ని తరిమికొట్టేందుకు, ఐకమత్యాన్ని చాటిచెప్పేందుకు మరింత నిబద్ధతతో ప్రచారం సాగిస్తామని తెలిపింది. ఈ ఘటనను మందిర్ కమ్యూనిటీ మొత్తం తీవ్రంగా ఖండించినట్లు పేర్కొంది. మరోవైపు, ఈ ఘటనపై భారత సంతతికి చెందిన చట్ట సభ్యుడు అమి బెరా స్పందించారు. విద్వేష రాతలను ఆయన ఖండించారు. శాక్రిమెంటో కౌంటీలో జాతి, మతం సహా ఎలాంటి విద్వేషాలకు తావులేదని తేల్చిచెప్పారు. మతం ఏదైనా మన కమ్యూనిటీలో అభద్రతాభావానికి చోటులేదని, అందరూ గౌరవంగా, సెక్యూర్డ్ గా ఉండేలా మనమంతా ప్రవర్తించాలని పిలుపునిచ్చారు.

బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైళ్లు వాడితే..

ఆ దేశాలపై అణుదాడి చేస్తాం..

మొదటి పేజీ తరువాయి

ఒకవేళ అణ్వాయుధ రహిత దేశం నుంచి తమపై దాడి జరిగితే, ఆ దాడికి అణ్వాయుధ దేశం మద్దతు ఇస్తే, దాన్ని సంయుక్త దాడిగా పరిగణిస్తామని, ఆ సందర్భంలో తాము అణ్వాయుధాన్ని వాడనున్నట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్ అణ్వాయుధ రహిత దేశమని, ఒకవేళ ఆ దేశం కనుక అణు దాడిలో పాల్గొంటే, దానిపై న్యూక్లియర్ వెపన్ ప్రయోగించే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. పశ్చిమ దేశాలు అందిస్తున్న లాంగ్ రేంజ్ మిస్సైళ్లను ఒకవేళ ఉక్రెయిన్ వాడితే, అప్పుడు ఆ దేశంపై అణు బాంబుతో దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. బుధవారం నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్ ఉన్నతాధికారులతో చర్చించిన ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఒకవేళ రష్యాపై భారీ స్థాయిలో మిస్సైల్ లేదా వైమానిక దాడి జరిగితే, దాని గురించి సమగ్రమైన సమాచారం అందితే, అప్పుడు అణ్వాయుధాన్ని వాడుతామని అన్నారు. రష్యాతో పాటు మిత్రదేశమైన బెలారస్‌పై కూడా దాడి జరిగితే తిప్పికొడుతామన్నారు. శత్రు దేశాలు ఒకవేళ బాలిస్టిక్ లేదా క్రూయిజ్ మిస్సైళ్ల, లేదా వ్యూహాత్మక వైమానిక దాడి, డ్రోన్లను వినియోగించినా.. ఆ దేశాలపై అణ్వాయుధాలతో అటాక్ చేయనున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే తాము ప్రకటించిన కొత్త అణు సిద్ధాంతం ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందన్న విషయాన్ని మాత్రం పుతిన్ స్పష్టం చేయలేదు.

జగన్ క్రిస్టియన్.. తిరుమలలో డిక్లరేషన్ పై సంగతకం చేయాల్సిందే: రఘురామకృష్ణరాజు

మొదటి పేజీ తరువాయి

తిరుమలకు చేరుకుని... 29న శ్రీవారిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో జగన్ ను ఉద్దేశించి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ క్రిస్టియన్ అనే విషయం అందరికీ తెలిసిందేనని రఘురాజు అన్నారు. అన్య మతస్తులు ఎవరు తిరుమలకు వెళ్లినా రూల్స్ పాటించాల్సిందేనని చెప్పారు. హిందూమతం పట్ల, స్వామివారి పట్ల విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. తిరుమల లడ్డూను వాసన చూసి వదిలేయకుండా నిండు విశ్వాసంతో లడ్డూను తినాలని చెప్పారు. తప్పు చేసిన జగన్ ను పాప పరిహారం చేసుకోవడానికి వేంకటేశ్వరస్వామి తిరుమలకు పిలిచినందుకు సంతోషంగా ఉందని రఘురాజు అన్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత స్వామివారి లడ్డూని స్వచ్ఛమైన నేతితో అద్భుతంగా చేయిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ఎలాంటి దోషాలు జరగకుండా హిందూ మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

మీడియా ప్రతినిధులపై కర్ణాటక సీఎం అసహనం

మొదటి పేజీ తరువాయి

మీడియా ప్రతినిధుల మైక్‌ను పక్కకు తోసేశారు. అవసరమైతే తాను మీడియాను పిలిచి మాట్లాడుతానని తెలిపారు. కర్ణాటకలో మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) స్కాంలో సిద్ధరామయ్య చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన ముడా స్కాంలో సిద్ధరామయ్యను విచారించడానికి గవర్నర్ అనుమతి ఇచ్చారు. దీనిపై ఆయన హైకోర్టుకు వెళ్లగా, గవర్నర్ అనుమతి ఇవ్వడం చట్టబద్ధమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ తర్వాత కర్ణాటక లోకాయుక్త అధికారి ఆధ్వర్యంలో దర్యాప్తునకు ప్రత్యేక న్యాయస్థానం అనుమతించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సిద్ధరామయ్య తన సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ, జేడీఎస్ డిమాండ్ చేస్తున్నాయి. ప్రతిపక్షాల డిమాండ్‌పై స్పందించాలని మీడియా ప్రతినిధులు అడగగా... సిద్ధరామయ్య సహనం కోల్పోయారు.

రాజీనామా చేసేది లేదు : - తాను రాజీనామా చేసే ప్రసక్తి లేదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. గతంలో మాజీ సీఎం కుమారస్వామిపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు రాజీనామా చేయలేదన్నారు. “నేను రాజీనామా చేయను... ఎందుకు రాజీనామా చేయాలి?” అని ప్రశ్నించారు. మొదట కుమారస్వామిని రాజీనామా చేయనీయండన్నారు.

హైడ్రా బాధితులకు అండగా ఉంటాం... అక్కడకు రండి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

తమకు ఓటు వేసి గెలిపించినందుకు హైదరాబాద్ ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అక్కడకు రాలేని పరిస్థితుల్లో హైదరాబాద్‌లో దాదాపు అందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ కార్పోరేటర్లే ఉన్నారని, వారి వద్దకు వెళ్లవచ్చన్నారు. న్యాయపరంగా అండగా ఉంటామన్నారు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించాలని న్యాయస్థానం ద్వారానే ప్రభుత్వానికి చెప్పిస్తామని తెలిపారు. పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తున్నారని ఆరోపించారు. సామాన్యుల పట్ల అమానవీయంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న దుకాణాలు నడుపుకునే వారు చాలా చిన్న చిన్న వాళ్లేనని అన్నారు. ఆక్రమణల తొలగింపు మంచిదే కానీ... ప్రత్యేకంగా వెండింగ్ జోన్‌ను ఏర్పాటు చేసి వారిని అక్కడి నుంచి పంపించాలని సూచించారు. కోటీశ్వరుల ఆక్రమణలు కూల్చివేస్తే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చని... కానీ సామాన్యులు ఇబ్బంది పడతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ శాఖ ఏం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. కొంతమంది నివాసాలు రిజిస్ట్రేషన్ అయిన మూడు రోజులకే కూల్చివేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. అందుకే అన్యాయం జరుగుతున్న వారికి అండగా ఉండాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. తాము పేదల వద్దకు వెళ్లి... బుల్డోజర్లను అడ్డుకుంటామన్నారు. తాము ఆక్రమణలను ప్రోత్సహించడం లేదని, కానీ మానవీయ కోణంలో ఆలోచించాలని సూచిస్తున్నామన్నారు. అయినా, ఆక్రమణలు అన్నీ కాంగ్రెస్ వారివే ఉంటాయని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు న్యాయం చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఆక్రమణలన్నింటినీ కూలగొట్టాలని ప్రభుత్వం భావిస్తే జీహెచ్ఎంసీ కార్యాలయం నాలా మీదనే ఉందని గుర్తించాలన్నారు. మంత్రులు ఇళ్లు, ఫామ్ హౌస్‌లు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నాయని ఆరోపించారు.

కుదురుపాకలో స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్నానని కేటీఆర్ ట్వీట్

పెద్దపల్లి జిల్లాలోని కుదురుపాకలో కేటీఆర్ ఈ రోజు స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తన గ్రాండ్ పేరెంట్స్ జె.కేశవరావు, లక్ష్మీల జ్ఞాపకార్థం ఈ స్కూల్ భవంతిని నిర్మించినట్లు తెలిపారు.

పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీ నిర్వహించిన 1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల నోటిఫికేషన్ లో ఉద్యోగాలు సాధించి ఆర్ అండ్ బీ శాఖకు కేటాయించబడిన 156 మంది ఏఈఈలకు గురువారం మాదాపూర్ న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్) లో నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, కొందరు పాలకులు, అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్థం యావత్ ఇంజనీర్లందరికి మాయని మచ్చగా మారిందన్నారు. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యనో, నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ వంటి ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలి కానీ కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను కాదని మీ అందరిని కోరుకుంటున్నాని అన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూశామన్న మంత్రి దయచేసి అలాంటి ఇంజనీర్లను కనీసం కలలోకి కూడా రానివ్వకండని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మీ కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉందని, మీరంతా మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటలో సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రాష్ట్ర ప్రగతిలో కీలకమైన సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి ట్రిపుల్ ఆర్ తో పాటు, టిమ్స్ హాస్పిటల్ భవనాలు, జిల్లాల్లో పరిపాలనపరమైన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. మీరంతా కొత్తగా ఎంపికై ఉద్యోగాల్లోకి చేరుకుంటున్న ఈ సమయంలో మీరు నిర్మించేది కేవలం రోడ్డో, బ్రిడ్జినో, భవనమో కాదని, అది లక్షల మంది అవసరాలు తీర్చే ఒక కట్టడం అన్న సంగతిని గుర్తెరగాలని సూచించారు. మీరు చేయిస్తున్న ప్రతీ పని మాదో, మీదో కాదని, రాష్ట్ర ప్రజల సంపదను బాధ్యతగా వారి కోసం వినియోగించే ఒక యజ్ఞంగా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

రిక్రూట్మెంట్లను వేగవంతం చేసి పోస్టింగులు ఇచ్చాము.. :- గత ప్ర

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మండల విద్యార్థి ఎంపిక

నల్లచెరువు, (శుభోదయం న్యూస్): ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం జిల్లా స్థాయిలో అథ్లెటిక్ క్రీడా పోటీలు అనంతపురం పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించారు.ఈ క్రీడా పోటీలకు నల్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.సుజైన్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల పీడీలు వి.షఫీ,సంధ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినీ ఎస్.సుజైన్ అండర్-17 విభాగం నందు 100 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానంలోను,4ఐ100 పరుగు పందెంలో మొదటి స్థానంలో గెలుపొందినట్లు తెలిపారు.శ్రీకాకుళం నందు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఈ విద్యార్థిని పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ నల్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు కూడా మరికొంతమంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.అండర్-17 విభాగంలో బాలికల కబడ్డీ నందు ఎస్.సుజైన్,సిరివెన్నెల,బాలుల విభాగంలో చరణ్ సాయి, వేణు, నాగేంద్ర,అండర్ -14 బాలికల కబడ్డీ నందు స్పందన,వెన్నెల, బాలికల నందు విక్రమ్, నందకుమార్ ఎంపికైనట్లు తెలిపారు.అండర్-17 బాలికల కోకో నందు వైస్.హాసిని,అండర్ -14 బాలికల కోకో విభాగం నందు ఫిరదౌస్,షహసాజ్,అప్సానా, అండర్ -14 బాలుర విభాగం నందు ధనుష్ ఎంపికైనట్లు పేర్కొన్నారు.యోగ నందు గౌస్ పీర్,సత్యవేలు,చెస్ క్రీడ నందు అలేఖ్య, అండర్-17 విభాగం నందు హర్షవర్ధన్ రెడ్డిలు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.పాఠశాల నుండి రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎన్నిక అవడంతో విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి,గౌస్ ఖాన్, శుభహాన్,అశోక్ రెడ్డి, అనిత, సుజనా, రెడ్డమ్మ లక్ష్మీదేవి, తదితర ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతి ఒక్కరూ సమతుల ఆహారాన్ని పోవాలి

-ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమల్లేశ్వరి

తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం చీకటి మానిపల్లి జరిగిన పౌష్టికాహార మాసోత్సవాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమల్లేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ హాజరు అయిన తల్లులకు పోషకాహార ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. గర్భవతి బాలింత దశలో తల్లులకు పోషకాహార ప్రాధాన్యత చాలా ప్రాముఖ్యమని, ప్రతి ఒక్కరు సమతుల ఆహారాన్ని తీసుకుంటూ, పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి గర్భవతి అంగన్వాడీ కేంద్రాల సేవలు పొందాలన్నారు. ప్రతి తల్లీ అనిమియాకు గురి కాకుండా ఉండాలన్నారు పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి మంచి ఆహారముతోనే సాధ్యము అవుతుందన్నారు .అలాగే ప్రతి తల్లీ 1000 రోజుల సంరక్షణ గురుంచి అవగాహన కల్పించారు పౌష్టికాహారం. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ, అంగన్వాడి టీచర్లు ,ఆయాలు మరియు తల్లులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైన ఆక్స్ ఫర్డ్ మరియు శ్రీ శారద హై స్కూల్ విద్యార్థులు

తనకల్లు, (శుభోదయం న్యూస్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి పోటీలలో ఆక్స్ ఫర్డ్ మరియు శ్రీ శారద హై స్కూల్ విద్యార్థులు కబ్బడి ఆటలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీలలో ఆక్స్ ఫర్డ్ మరియు శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన కబడ్డీ టీం సభ్యులు నిన్న జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి పోటీల లో బాగా రాణించి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ తెలిపారు. మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి, నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు , మురళి , నజీర్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

స్మశాన వాటికల్లో చెత్తా, చెదారాలు క్లీన్ చేయించండి

యాడికి మే ఐ హెల్ప్ యు

ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం

యాడికి, సెప్టెంబర్ 28 (శుభోదయం న్యూస్) :మండల కేంద్రంలోని స్మశాన వాటికల స్థితిగతులపై యాడికి మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ అధికారులకు వినతి పత్రం అందించడం జరిగిందని యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా కోన రోడ్డులోని స్మశానం కు దారి లేకుండా మొత్తం మట్టి కుప్పలతో మూసుకుపోయింది. ఇలాంటి పరిస్థితులు పై మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ తరపున యాడికి ఏమ్మార్వో ప్రతాపరెడ్డి పంచాయతీ ఈవో ఎర్రిస్వామి మరియు యాడికి సీఐ ఏం ఈరన్న కి వినతి పత్రం అందిచడం జరిగింది. స్మశానాల్లో ఏర్పడిన పరిస్థితుల ప్రభావాన్ని బట్టి ముళ్ళు, కంపలు,గాజువడకలు, ఇనుపతుంటలు వల్ల చెప్పులు వేసుకుని శవ కార్యక్రమం చేయవలసి వస్తుందని దయచేసి చెత్తాచెదారం నీట్ గా చేయించి ప్రహరీ గోడలు నిర్మించాలని యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ తరపున కోరడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చింతా నరసింహ, సాయివరపు నాగరాజు గాంధీజీ స్కూల్ రామమోహన్, హరి స్వామి, పోలిశెట్టి రామాంజి, ఉడుముల వెంకట రాముడు బండారు ధనుంజయ,సకారే శంకరప్ప, మెటికల చెన్నయ్య నిచ్చెన మెట్ల చంద్రశేఖర్, జొన్నల వెంకటేష్, టి లక్ష్మీకాంతమ్మ, పూజారి రాము, గుత్తి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాయపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ కోర్టు కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

వరద, సహాయక చర్యల్లో సమర్ధవంతంగా పనిచేసిన రెవిన్యూ, ఇతర శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) : ఏలూరు, సెప్టెంబరు, 28 : జిల్లాలో రెవిన్యూ పరంగా కోర్టు కేసులను తక్షణ పరిష్కారానికి రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ డివిజనల్ అదికారులు, మండల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లతో రెవిన్యూకు సంబంధించి పెండింగ్ కోర్టు కేసులు, ఫ్రీ హోల్డ్ ల్యాండ్, ఇటీవల వచ్చిన వరద నష్టానికి సంబంధించిన అంశాలపై సమీక్షించారు. రెవిన్యూశాఖకు సంబంధించి పెండింగ్ కోర్టు కేసుల పరిష్కారంపై ఆర్డివోలు, తహశీల్దార్లు రిట్ పీటీషన్ డైరెక్షన్, కోర్టుధిక్కారణ కేసులు, డాక్యూమెంట్ మేనేజ్ మెంట్, ఇంప్లిమెంటేషన్ తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. కోర్టు కేసులు స్టేజివారీ రిపోర్టుల నివేదికను కలెక్టరేట్ కు అందజేయాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో ఫ్రీ హోల్డ్ ల్యాండ్ కింద ఇచ్చిన భూములను వెరిఫికేషన్ చేసి నివేదికను సమర్పించాలన్నారు. ఇటీవల జిల్లాలో వరదలు కారణంగా నష్టానికి సంబంధించి పూర్తి నివేదికను త్వరితగతిన కలెక్టరేట్ కు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు కారణంగా జిల్లా రెవిన్యూ యంత్రాంగం చిత్తశుద్ధితో రేయి, పగలు విధులు నిర్వహించారని మరి ముఖ్యంగా ఏలూరు ఆర్డివో ఎన్ఎస్ కె ఖాజావలి వారి పరిధిలోని కైకలూరు, కొల్లేరు లో వచ్చిన వరద, అలాగే నూజివీడు ఆర్డివో వై భవానీశంకరి నూజివిడు వరదను ఎదుర్కొనడంలో వీరి ఇరువురు మంచి పనితీరును కనబరిచారన్నారు. వరదల సహాయక చర్యల్లో రెవిన్యూ యంత్రాంగంతోపాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు. నమావేశంలో డిఆర్ఓ డి. పుష్పమణి, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉలవపాడు స్వర్ణాంధ్ర 2047 అవగాహన కార్యక్రమం

కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ఉలవపాడు జి వి ఎస్ ఎం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఉలవపాడు లో స్వర్ణాంధ్ర ఏ 2047 పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నాడు నిర్వహించడం జరిగినది. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మరియు అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడవాలని ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు సూచించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం వారు అందించిన క్యూఆర్ కోడ్ ద్వారా అడిగిన ప్రశ్నలకు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు వారి సలహాలను మరియు సూచనలను పొందుపరచి గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం ఉన్నటువంటి సర్టిఫికెట్లు కూడా పొందడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పక్కాగృహాలనిర్మాణం చెల్లింపులపై అపోహలువద్దు

డిసెంబర్ 25 తరువాత కేంద్రప్రభుత్వంనిధులురద్దు

జిల్లాగృహనిర్మాణశాఖప్రాజెక్ట్ డైరెక్టర్-వేణుగోపాల్

బిట్రగుంట, (శుభోదయం న్యూస్):జిల్లాలోవివిధదశలలోఉన్న పక్కా గృహాలనిర్మాణం డిసెంబర్ 25 నాటికి పూర్తిచేసుకోవాలని ఆపై కేంద్రప్రభుత్వంనుండి గృహ నిర్మాణానికి ఇచ్చేనిధులు నిలుపుదలఅవుతాయని, తదుపరిరాష్ట్రప్రభుత్వం, లేదా సొంతనిధులతోఇల్లు నిర్మించుకోవలసివస్తుందని నెల్లూరుజిల్లా గృహనిర్మాణశాఖ ప్రాజెక్టుడైరెక్టర్ తలపల వేణుగోపాల్ తెలిపారు. శనివారం బోగోలుతాసిల్దార్ కార్యాలయం వెనకవైపుఉన్న జగనన్న లేఅవుట్ ను గృహనిర్మాణశాఖ ఈఈ మాధవరావుతో కలిసి పరిశీలించాడు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వం మారినప్పటికీ ఇళ్లనిర్మాణం చెల్లింపులలోఎలాంటిఅపోహలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం నిర్ణయించినమేరకు పూర్తిస్థాయిలోచెల్లింపులు జరుగుతాయని, చెల్లింపులలో ఎలాంటిసమస్యలుఉన్నా నేరుగా తనదృష్టికి తీసుకునివస్తే సత్వర పరిష్కారంచూపుతామన్నారు. తమసంస్థ కేంద్రకార్యాలయంవద్ద 700 కోట్లునిధులుఅందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో 89వేల ఇల్లునిర్మించాల్సిఉండగా 22,000 మాత్రమే నిర్మాణంపూర్తయ్యాయని 38,700 వివిధదశల్లోఉన్నాయనితెలిపారు. ఇంతవరకునిర్మాణంచేపట్టని లబ్ధిదారులకు మరలతిరిగికొత్తగా ఇల్లు మంజూరుకాదని ఒకసారి ఆధార్ తో అనుసంధానమైన తరువాత మరలాఇల్లుమంజూరు చేయడం కుదరదన్నారు. ఈ విషయాన్నిగమనించి లబ్ధిదారులు డిసెంబర్ 25 నాటికినిర్మాణాలు పూర్తిచేసుకోవాలనితెలిపారు. పై కార్యక్రమంలో ఆయనవెంట ఎంపీడీవో కార్యాలయం పరిపాలనఅధికారిఆర్. గోవిందరావు, ఇంజనీరింగ్ సహాయకుడు షర్మిష్ట ,భాస్కర్ తదితరులు ఉన్నారు.

డాక్టర్ రవ్వా శ్రీనివాసులు కి శ్రీ సాయి మహానుభావ జాతీయ పురస్కారం



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణానికి చెందిన శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు కి శనివారం చిలకలూరిపేట లోని దత్త సాయి సన్నిధి యందు శ్రీ షిర్డీ సాయిబాబా 189 వ జయంతి సందర్భంగా జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా చిలకలూరిపేట శాసన సభ్యులు శ్రీ పత్తిపాటి పుల్లారావు గారి సమక్షంలో శ్రీ జగదాంబ త్రిశక్తి పీఠాధిపతులు బ్రహ్మశ్రీ తాళ్లూరి బెనారస్ బాబు గురూజీ గారి చేతుల మీదుగా శ్రీసాయి మహానుభావా జాతీయ ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం జరిగింది.అవార్డు గ్రహీత రవ్వా శ్రీనివాసులు గారు మాట్లాడుతూ శ్రీ సాయి మహానుభావా అవార్డుకు నేను చేస్తున్న వివిధ రకాల భక్తి సేవా కార్యక్రమాలను గుర్తించి నన్ను ఎంపిక చేసిన పూసపాటి బాలాజీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం నిరుపేదలకు, మతిస్థిమితం లేనివారికి, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ, నిత్యావసర సరుకుల పంపిణీ మరియు వివిధ రకాల సేవలను గుర్తించి వచ్చింది అని తెలిపారు.

తిరుమల లడ్డూను కల్తీ చేసి అపచారానికి వడికట్టారు

కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్న టిడిపి, బిజెపి, జనసేన నేతలు

కావలి, (శుభోదయంన్యూస్) : పరమ పవిత్రమైన తిరుమల, తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూను కల్తీ చేసి గత ప్రభుత్వం అపచారానికి వడికట్టిందని కావలి పట్టణ తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ఆరోపించారు.. శనివారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ సీనియర్ నాయకులు తిరువీధి ప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు.. డబ్బు కోసం ఏదైనా చేసే సిద్ధహస్తుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఎవరు అడ్డు వచ్చినా చూడడని తల్లి, తండ్రి, దేవుడు అని చూడకుండా డబ్బు సంపాదించడమే జగన్ లక్ష్యమని మండిపడ్డారు. తిరుమలలో జరిగినది ఘోర తప్పిదమని, నాణ్యతలేని ఆహారంతో అన్నదానం జరుగుతున్నదని మండిపడ్డారు.. నెయ్యి కల్తీ జరిగినది బయట పెడితే హిందువులను ఇబ్బంది పెట్టడం ఎలా అవుతుందని, తప్పు కప్పి పెట్టమనటం ఎంతవరకు సమంజసం అన్నారు. ఏడుకొండలను రెండు కొండలు చేస్తా అన్న వ్యక్తి ఎక్కడున్నారో తెలుసని, ఈ అపచారం చేసిన వారిని కూడా స్వామి తప్పక శిక్షిస్తారని అన్నారు.. లడ్డులో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులు ఈరోజు గుడులు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి పూర్తి ఆధారాలతో కల్తీ జరిగింది అని మాట్లాడటం జరిగిందన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన లడ్డు కల్తీని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి వారి మత విశ్వాసాలను గౌరవించాలని, అలాగే జగన్ మోహన్ రెడ్డి కూడా డిక్లరేషన్ పై సంతకం చేసి తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని అన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోకూడదని జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి నోటీసు ఇవ్వలేదని, ఇచ్చారని జగన్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదం అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ఎన్నో దేవాలయాల్లో అపచారాలు జరిగాయని, ఏనాడు సంప్రోక్షణ జరపలేదని అన్నారు. ఈరోజు గుడుల చుట్టూ వైసిపి నాయకులు తిరగటం విడ్డూరంగా ఉందన్నారు.. ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామికి, కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామికి తేడా తెలియకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వంద రోజుల్లోనే చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు. పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4000గా అందించడం, అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపటం, ప్రజల ఆస్తులను భక్షించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీని ప్రకటించడం వంటి వాటితో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. విజయవాడలోని వరద ముంపు ప్రాంతాలను స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి, 10 రోజుల పాటు వాళ్లకు అందుబాటులో ఉంటూ, ప్రతినిత్యం వారిని సంరక్షిస్తూ వారికి సహాయం చేస్తూ గడిపారని అన్నారు. హిందూ ధర్మం గురించి మాట్లాడే హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని, చేసిన తప్పును ఒప్పుకొని క్షమాపణ కోరాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్, అర్షియా బేగం, ఆత్మకూరి నాగరాజు, మంచాల ప్రసాద్, కోట వెంకట్, కావేటి చిన్నకోటయ్య, రఫీ అహ్మద్, ఏటూరి శివ కుమార్, టివిన్ టియుసి శాంతి కుమార్, టివిన్ఎస్ఎఫ్ శివ, కమ్మిశెట్టి రమణయ్య, వల్లేరి వెంకట కిరణ్, అక్కిల గుంట సూర్య ప్రకాష్, దేవరాల సురేష్, జనసేన నాయకులు మన్నేపల్లి రిషికేష్, తదితరులు పాల్గొన్నారు..

ఆర్ఎస్ఆర్ లో హార్ట్ పై అవేర్నెస్ క్యాంప్

బిట్రగుంట,(శుభోదయం న్యూస్) : బోగోలు మండలం కడనూతల గ్రామంలోగల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ హార్ట్ డే (సెప్టెంబర్ 29) పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో సి. ఎస్. సి డిపార్ట్మెంట్ పర్యవేక్షణలో హార్ట్ పై అవేర్నెస్ క్యాంప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవేర్నెస్



క్యాంప్ నెల్లూరు లోనీ ప్రముఖ హాస్పిటల్ అయినా అపోలో హాస్పిటల్ లో కార్డియాలజిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ సర్మిలి నౌశీన్ ఎండి, డిఎం, గారు ముఖ్య అతిథిగా పాల్గొని హార్ట్ కు సంబంధించి అవగాహన కల్పించారని తెలిపారు. డాక్టర్ షర్మిలి మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ ప్రధానంగా రెండు విధాలుగా వస్తుందని అందులో మొదటిదాకి కారణాలేవంటే ఏజ్, జెండర్, జెనెటిక్ మరియు పర్సనాలిటీని బట్టి వస్తుందని, వీటిని నివారించడానికి వీలు కాదని తెలిపారు. అలాగే స్మోకింగ్, ఆల్కహాల్, స్ట్రెస్, హై బీపీ, షుగర్, అధిక బరువు వంటి ద్వారా హార్ట్ ఎటాక్ వచ్చిన నివారించడానికి వీలుంటుందని తెలిపారు. అలాగే చిన్నపిల్లల్లో గుండె జబ్బులకు కారణాలు నివారణ చర్యలు కూడా తెలిపారు. అలాగే గ్యాస్టిక్ నోప్పులకు గుండె జబ్బు వచ్చిన నొప్పులకు తేడా గురించి కూడా వివరించారు. అలాగే రెగ్యులర్గా మంచి ఆహార అలవాటులతో పాటు ఉదయం వ్యాయామం చేయటం నివారణకు తోడ్పడుతుందని అలాగే ఆస్పిన్ టాబ్లెట్ ఫస్ట్ ఎయిడ్ గా ఉపయోగించాలని తెలిపారు. తదనంతరం నెల్లూరు అపోలో హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డులో పనిచేస్తున్న ప్రముఖ టెక్నీషియన్ అయినా మనీ గారు సి పి ఆర్ ను వీడియో రూపంలో మరియు విద్యార్థులచే డెమో కూడా చేపిచ్చి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ఎలా ప్రథమ చికిత్స చేయాలి ప్రాణాన్ని ఎలా నిలబెట్టగలగాలి అని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు చాలా వివరంగా డెమో రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్ వి రమణారెడ్డి అన్ని విభాగాల అధిపతులు అపోలో హాస్పిటల్ కావలి పి ఆర్ ఓ గా పనిచేస్తున్న మాధవ, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త కిరణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెస్ పోటీలకు మిరియాల విద్యార్థులు ఎంపిక



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం మాచర్ల లోని బాలుర ఉన్నత పాఠశాల లో జరిగిన మాచర్ల నియోజకవర్గ స్థాయి చెస్ పోటీల్లో కారంపూడి మండలం మిరియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9 వ తరగతి చదువుచున్న కె. మనీష, బి. భావన లు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి చెస్ పోటీలకు అండర్ 14 విభాగం లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకసిరి వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం పాఠశాల లోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన%శీ%దుకు వ్యాయామ ఉపాధ్యాయురాలు అంజమ్మకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో విద్యాకమిటి చైర్మన్ తిప్పాబత్తుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు వ్యాయామ ఉపాధ్యాయురాలు అంజమ్మకు అభినందనలు తెలియజేశారు.

2030 నాటికి మనుషులలో రాబిస్ మరణాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

విజయవాడ (శుభోదయం న్యూస్) : సెంట్రల్ రిపోర్టర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గంలోని ముత్యాలంపాడు వెటర్నరీ హాస్పిటల్ నందు ప్రపంచ రాబిస్ దినోత్సవం 2024 వేడుకలు నిర్వహించడమైనది. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు ప్రపంచవ్యాప్తంగా రాబిస్ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి మరియు ఈ వ్యాధిని నిర్మూలించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. రాబిస్ అనేది ఒక వైరల్ ఇన్ఫెక్షన్ అని, ఇది సాధారణంగా కుక్కలు, పిల్లులు, గబ్బిలాలు వంటి జంతువుల కాటు ద్వారా మనుష్యులకు వ్యాపిస్తుందిఅని, ఈ వైరస్ మెదడు మరియు నాడీ వ్యవస్థపై దాడి చేస్తుంది వెంటనే చికిత్స చేయకపోతే ప్రాణాంతకం గా మారే అవకాశం ఉంది అని. రాబిస్ వ్యాక్సిన్ తీసుకోవడం చాలా ముఖ్యం ముఖ్యంగా పశువైద్యులు, ప్రయోగశాల సిబ్బంది, వన్యప్రాణి సంరక్షకులు వంటి వారు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలి అని. మన పెంపుడు జంతువులకు సకాలంలో వ్యాక్సిన్ వేయించాలి ఒక వేళ ఎవరినైనా కుక్క కరిచిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలి అని వీటి మీద ప్రజలకు అవగాహన కల్పించాలని ఇటీవల పిల్లల మీద వీధి కుక్కలు దాడులు అక్కడక్కడ నమోదు అవుతున్నాయని కుక్కల నుండి పిల్లలను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులు జాగ్రత్తగా వహించాలి అని.రాబిస్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి అయినప్పటికీ, దీన్ని పూర్తిగా నివారించవచ్చు, రాబిస్ గురించి అవగాహన పెంచుకోవడం మరియు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నిర్మూలించవచ్చు అని. ఈ కార్యక్రమంలో వెటర్నరీ హాస్పిటల్ అధికారులు పాల్గొన్నారు

ఏపీ స్మార్ట్ ఆంధ్ర ఫౌండేషన్ సహకారం తో
కుట్టు మెషిన్ ల పంచిన బోండా ఉమా

విజయవాడ (శుభోదయం న్యూస్)సెంట్రల్ రిపోర్టర్ : ఏపీ స్మార్ట్ ఆంధ్ర ఫౌండేషన్ వారి సౌజన్యంతో విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో 58వ డివిజన్ ఆంధ్రప్రభ కాలని విశాల్ మార్ట్ ఎదురు, కమ్యూనిటీ హాల్ నందు విజయవాడ వరద బాధిత మహిళల జీవనోపాధి నిమిత్తం 100 కుట్టుమిషన్ లు అందించడం జరిగినది, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరావు, మరియు అధికారులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోంది అని,ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వ

పరిపాలన సాగుతోంది అని. వరదలతో ప్రజలకు అంతులేని కష్టం, అపార నష్టం వాటిల్లింది, ప్రభుత్వం సర్వశక్తులు సమీకరించుకుని సహాయక చర్యలు చేపట్టి వరద బాధితులను ఆదుకునేందుకు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే మంచి మనసు తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విజయవాడ వరద బాధిత ప్రాంతాల్లో సబ్సిడీ ధరలకే ప్రభుత్వం కూరగాయలు ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 వంట గ్యాస్ సిలిండర్లు' ఇస్తామని గత ఎన్నికల్లో చంద్రబాబు, మహిళలకు హామీ ఇచ్చారు అని, ఆ హామీని నిలబెట్టుకుంటూ ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభించనున్నారు అని. విజయవాడ నగరం లో నీటమునిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లకు రూ. 25 వేల రూపాయలు,దెబ్బతిన్న బైకులకు రూ. 3 వేల రూపాయలు,ఆటోలకు రూ. 10 వేలు,తోపుడు బండ్లకు రూ. 20 వేలు చరిత్రలో ఎప్పుడు ఎక్కడ లేని విధంగా నష్టపరిహారం కేటాయించి విడుదల చేసి నేరుగా వరద భాతిత కుటుంబ వారి అకౌంట్లోనే జమచేసి "ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల నోటితో నే చెప్పించిన నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఈరోజు వరద బాధిత కుటుంబాల లోని మహిళలు జీవనోపాధి నిమిత్తం 18వేల రూపాయలు విలువ చేసేటువంటి కుట్టుమిషన్లు అందించడం ద్వారా వారి కుటుంబాన్ని త్వరగా మెరుగుపరుచుకునేటువంటి అవకాశం ఉన్నదని ఇటువంటి మంచి పనులు తెలుగుదేశం ప్రభుత్వం తప్ప ఏ ప్రభుత్వం చేయలేదని మహిళలు స్వయం శక్తితో ఎదగడమే లక్ష్యంగా వారికి ఉపాధి కల్పనకై 100 మంది మహిళలకు కుట్టుమిషన్ అందించడం వల్ల గృహిణులు, యువతులు మరియు మహిళలు తమకు తాముగా ఉపాధిని సంపాదించుకోవడానికి ఒక అద్భుతమైన అవకాశం లభిస్తుంది అని, ఇది వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడంతో పాటు, సమాజంలో తమకు ఒక గుర్తింపును తెచ్చిపెడుతుంది. కుట్టు పని నేర్చుకున్న వారు తమ ఇంటి నుండే పని చేసి ఆదాయం పొందవచ్చు,ఆర్థిక స్వాతంత్ర్యం కుట్టు పని ద్వారా వచ్చే ఆదాయం వారికి ఆర్థికంగా స్వతంత్రంగా ఉండడానికి సహాయపడుతుంది అని,కుట్టు పని చేసే వారికి సమాజంలో ఒక గుర్తింపు లభిస్తుంది అని. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల కుటుంబ ఆదాయం పెరగడం వల్ల పేదరికం తగ్గుతుంది,సమాజ అభివృద్ధి మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడటం వల్ల సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉన్నది అని బోండా ఉమ, మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఫిరియా జగదంబ, ఘంటా కృష్ణమోహన్,పీరియా సోమేశ్వరరావు, అలా తారక రామారావు, దాసరి ఉదయశ్రీ, తదితరులు పాల్గొన్నారు

గ్రావెల్ కోసం కొండలు ధ్వంసం చేస్తున్న అక్రమాదారు



సిద్ధవటం, సెప్టెంబర్ 28(శుభోదయం న్యూస్): మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ పెద్దపల్లి రెవిన్యూ మిట్టపల్లి గ్రామం లోని కొండ ప్రాంతాలు గ్రావెల్ కోసం రాత్రి వేళల్లో జెసిబి యంత్రాలు ఏర్పాటు చేసి కొండలు వాగులు ధ్వంసం చేస్తున్న అక్రమ దారులు అక్రమంగా డబ్బులు సంపాదించడానికి మార్గాన్ని ఎంచుకొని రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా ఏదేచ్ఛగా గ్రావెల్ తరలిస్తున్నారని ఆ ప్రాంతవాసులు తెలియజేశారు సర్వేనెంబర్ 937 ప్రాంతంలోని గ్రావెల్ను అత్త అల్లుడు దానం చేసినట్లు ప్రభుత్వ ఖజానాను లోటీ చేస్తూ వేలాది రూపాయలు సంపాదించడానికి మార్గాన్ని ఎంచుకొని కొండలు ధ్వంసం చేస్తున్నారు రాత్రి వేళల్లో నిద్ర లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మిట్టపల్లి ఫారెస్ట్ కొండ ప్రాంతంలో అక్రమంగా చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు రాత్రి వేళలో మా సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారని ఆ ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేసి కొండ ఖనిజ సంపద ఫారెస్ట్ ఏరియా నుంచి తరలించకుండా గట్టి చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారి ప్రసాద్ తెలిపారు.

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన వైసీపీ నాయకులు

కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తొలిసారిగా ఒంగోలు కి విచ్చేసిన సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని సాదరంగా జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీంద్రారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బొట్ల సుబ్బారావు,



బోట్ల రామారావు, బాకా బ్రదర్ శివారెడ్డి బాకా బ్రదర్ రమేష్ రెడ్డి నగర అధ్యక్షులు కటారి శంకర్, నగర జాయింట్ సెక్రెటరీ జయప్రకాష్, సేవాదళ్ జాయింట్ సెక్రటరీ మేదగం, సీనియర్ నాయకులు కుంద శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి అలాగే వార్డు వార్డు అధ్యక్షులు కరుణాకర్ గారు నగర కార్యదర్శి నాటారుజనార్దన్ రెడ్డి మహిళా నాయకురాలు భూమి రెడ్డి రవణమ్మ మహిళా నాయకురాలు నాగమణి వార్డు కౌన్సిలర్లు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని పూలదండలతో సత్కరించి సాగర స్వాగతం పలికారు.

కనిగిరి పట్టణంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన
వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి ఆర్సి ఇన్చార్జ్, (శుభోదయం న్యూస్): వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు కనిగిరి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మీడియాతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతున్న మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక దానిని మభ్య పెట్టేందుకే శ్రీవారి లడ్డు వివాదం తెరపైకి తీసుకొచ్చారని అన్నారు ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని తిరిగి ఎన్నికల్లో వారికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి,కనిగిరి ఎంపీపీ దంతులూరు ప్రకాశం,పీ సి పల్లి జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బర్రా రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బుజ్జి, పామూరు మండలం సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, పామురు జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, కౌన్సిలర్లు మురళి,రాజీవ్, టౌన్ యూత్ అధ్యక్షులు రసూల్, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, సేవాదళ్ నాయకులు శ్రీహరి రెడ్డి, ప్రచార కమిటీ నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, తెలుగు మండల నాయకులు భాస్కర్ రెడ్డి, హనుమంతునిపాడు మండల నాయకులు ఆదినారాయణ రెడ్డి హనుమంతపురం సర్పంచి మధు రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరావు, ఆల శివ, మహిళా నాయకురాలు నాగమణి, పీసీపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ జయరాం రెడ్డి, ఆరు మండలాల మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నాయకుని గుడిగా పిలవబడే
అభయాంజనేయ స్వామి సన్నిధిలో దారపనేని, గుత్తి రాజా

ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):పామూరు పరిసర ప్రాంత ప్రజలు ఎంతో భక్తి పారవశ్యంతో కొలిచే నాయకుని దేవస్థానం శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు బాలాజీ జువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చి వరములను ప్రసాదించే అభయాంజనేయ స్వామి దర్శనము ఎంతో

పుణ్యాత్మకమని, దేవస్థానం ప్రధాన అర్చకులు విఠపు కుమారస్వామి తెలిపారు. దేవస్థానంలో గుత్తి వెంకటరాజా ధర్మపత్ని బుజ్జమ్మ దంపతులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, గద్దె సుబ్బయ్య, మిరియం సుబ్బరాయుడు, మట్లి రాహుల్ యాదవ్ , పోక నాయుడు బాబు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

రాజ్యాంగాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి
జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మా రెడ్డి

కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సినటువంటి అవసరం ఉపాధ్యాయుల పైన ఉంది అని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి అన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ప్రతి అంశాన్ని సామాన్య ప్రజలకి తెలియాలని అలా తెలియకపోతే ప్రజలకి చాలా ఇబ్బంది కలుగుతుందని అన్నారు అదేవిధంగా ప్రాథమిక విద్య నుంచి కూడా విద్యార్థులు విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కలిగిస్తూ ఉండాలని అలా చేయగలిగితే రాబోయే రోజుల్లో ఒక మంచి పౌర సమాజాన్ని నిర్మాణం చేయగలుగుతామని అన్నారు.జమిలి ఎన్నికల వల్ల కూడా ప్రమాదం ఉందని డాక్టర్ బ్రహ్మారెడ్డి గారు అన్నారు దీని మీద ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రజలు ఐక్యంగా ఉంటారని ప్రజలు తిరగబడితే ఏ ప్రభుత్వం కూడా నిలబడలేదని ఆయన అన్నారు.ప్రజలకు మేలు జరగాలని జనవిజ్ఞాన వేదిక భావిస్తుందని ఈ నేపథ్యంలోనే మూఢనమ్మకాల నిర్మూలన అదేవిధంగా విలువైనటువంటి విద్య విలువలు వాటి మీద ఎక్కువ ప్రచారం చేస్తుందని ఆరోగ్యం పట్ల కూడా గ్రామస్థాయిలో కూడా ప్రచార కార్యక్రమాలు చేపడుతుందని అదేవిధంగా ప్రజలకి మేలు జరిగే కార్యక్రమాల్లో జలవిజ్ఞాన వేదిక ముందుంటుందని ఆయన అన్నారు.కనిగిరిలోని యూటీఎఫ్ ఆఫీస్ లో శుక్రవారం రాత్రి జరిగినటువంటి కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మారెడ్డి గారు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమానికి సభకి జనవిజ్ఞాన వేదిక నాయకులు ఖాజా హుస్సేన్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మాలకొండ రెడ్డి రమణారెడ్డి బషీర,ఆది నారాయణ, ధనుంజయ, మీనా, రాయుడు, కొండమ్మ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ
నిర్వహించిన స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్

ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఏ తమీం అన్సారియా ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమం లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని నిషేధించాలని స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో శనివారం దూబగుంట పడమర పల్లి లో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ లు మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జరుగుతుందని

తెలిపారు. రీసైక్లింగ్ చేసే పద్ధతి లేకపోవడంతో 100 మైక్రోన్ ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులు అన్నిటిని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ప్లాస్టిక్ స్టిక్స్ ఉన్న ప్లాస్టిక్ పుల్ల కవర్లు తదితర 16 రకాల వివిధ వస్తువుల్ని నిబంధనలు ఉల్లంఘించి ఈ వస్తువులు ఎవరు తయారుచేసిన వినియోగించిన ఐదేళ్లు జైలు శిక్ష ఒక లక్ష రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్లాస్టిక్ కాలుష్యం అను బాంబు కన్నా ప్రమాదమని మనం వాడి పడేసిన ఒక ప్లాస్టిక్ బాటిల్ భూమిలో కలవడానికి సుమారు 450 సంవత్సరాలు పడుతుందని ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా జూట్ పేపరు, జనపనార ,కర్ర జుట్ బ్యాగులను, గుడ్డ సంచులను ప్రతి ఒక్కరు షాపుకు వెళ్లేటప్పుడు ఇంటి నుండే తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలిం చకపోతే ముందు తరాల వారికి ప్లాస్టిక్ వ్యర్థాల వల్లనే పెనుముప్పు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని కాన్సర్ కు కారణం కేవలం ప్లాస్టిక్ మాత్రమేనని కొన్ని పరిశోధనలో తేలిందన్నారు. కావున ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లను పూర్తిస్థాయిలో నిషేదిద్దామని అన్నారు. ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.అంగన్వాడి కార్యకర్తలతో కలసి ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు గద్దె అనిత,అమల,భాగ్యలక్ష్మి, రమీజా, వాణి, సుభాషిని, కృష్ణవేణి, పార్వతి, పాల్గొన్నారు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది
ఎం వి ఎస్ పార్వతి(సెక్టార్ సూపర్వైజర్)

ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : పౌష్టికాహారంతో వ్యాధులు దూరం అని సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి అన్నారు.ఆమె అధ్యక్షతన

మండలంలోని వీరభద్రాపురం ప్రాథమిక పాఠశాల నందు పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా రాగులు, సొజ్జలు,గోధుమలు,జొన్నలు,చిరుధాన్యాలు అవి తింటే ఆరోగ్యం గా ఉంటారని ప్రతిఒక్కరూ వీటిని తప్పకుండా తినాలన్నారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టపోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. బాలింతలు సైతం సమతులిత పౌష్టికాహారం తీసుకోవడం వాళ్ళ చంటి బిడ్డలకు తల్లి పాలు సమృద్ధిగా అందుతాయన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని లబ్ధిదారులు రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండే వరకు వివాహాలు చేయడం నేరమని అన్నారు. అంగన్వాడీల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహారమును చిన్నారులతోపాటు గర్భిణీ, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ తెరిసి ఉండాలని, లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమములో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోటిరెడ్డి, ప్రభాకర్, ఏఎన్ఎం పద్మ, ఎం ఎల్ పి హెచ్ అనంతలక్ష్మి, ఆశ కార్యకర్త ప్రభావతి, సెక్టార్ టీచర్స్, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు

అక్టోబర్ 1 నుంచి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది

భీమా నాయక్ ,కిషోర్ బాబు

ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు అన్నారు. ఈ యాక్ట్ ప్రకారం గ్రామాల్లో ప్రజలు ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు చేయకూడదని వారు సూచించారు.పోలీసు వారి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని యాక్ట్ ను ఉల్లంఘిస్తే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్ ఆనంద్

ఈవీఎం గోడౌన్లను రాజకీయ ప్రతినిధులతో కలసి పరిశీలించిన కలెక్టర్

నెల్లూరు జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : ఈవీఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు,వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు.గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ షఫీ మాలిక్ డీటీ అశోక్ వర్ధన్ టిడిపి బిజెపి వైయస్సార్ కాంగ్రెస్ బిఎస్పీ పార్టీల ప్రతినిధులు రసూల్ శ్రీనివాస్ రాజేష్ మురళీధర్ రెడ్డి శ్రీరామ్ పుష్పాంజలి తదితరులు ఉన్నారు.

మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్

నెల్లూరు జిల్లా ప్రతినిధి,(శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులు ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద ఉద్యాన వన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి తీసుకోవలసిన చర్యల పై మైక్రో ఇరిగేషన్ అధికారులు మరియు మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరానికి10వేల500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సౌకర్యం సౌకర్యం కల్పించ డానికి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది అన్నారు.అయితే ఇప్పటి వరకు8వేల161 హెక్టార్లల భూములను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో మైక్రో ఇరిగేషన్ అధికారులు 1523 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అందించడానికి ప్రాథమిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు.జిల్లాలో 147 మంది రైతులకు సంబంధించి 240 హెక్టార్లలో ఉద్యాన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం అందించ డానికి నాన్ సబ్సిడీ నగదును జమ చేయడం జరిగింది అన్నారు.మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వంఇచ్చిన లక్ష్యాలను త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అన్నారు.మైక్రో ఇరిగేషన్ కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య తరిస్తుందని ఆయన చెప్పారు. సమయం తక్కువ ఉన్నందున మైక్రో ఇరిగేషన్ లక్ష్యాలను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మైక్రో మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపురం లో ఘనంగా మన ఇళ్ళు మన గౌరవం కార్యక్రమం

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం, (శుభోదయం న్యూస్): సెప్టెంబర్ 28 :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఇళ్ళు మన గౌరవం కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో మండల అభివృద్ధి అధికారి పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ శివకుమార్ మాట్లాడుతూ సైదాపురం మండలంలో మన ఇళ్ళు మన గౌరవం కార్యక్రమాన్ని గ్రామ స్థాయి అధికారులు మరియు సచివాలయం సిబ్బందితో కలసి నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సైదాపురం మండలంలో ఉన్నటువంటి 10 లేవుట్లు మరియు 400 మంది లబ్ధిదారులతో కలసి ఘనంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని లబ్ధిదారులు అందరూ ఎంతో సంతోషం గా పాల్గొనడం జరిగిందన్నారు.త్వరితగతిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని సిబ్బందికి లబ్ధిదారులకు సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో మండల హౌసింగ్ ఏఈ టీ.భాస్కర్ రావు సైదాపురం పంచాయతీ కార్యదర్శి ఇంద్రాణి మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పలు శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గుఱ్ఱం జాషువా కవితలే పవన్ కళ్యాణ్ కు స్ఫూర్తి

గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) గుంటూరు:నవయుగ కవి, దళిత వర్గ జ్వాలా దీప్తి , విశ్వనరుడు గుఱ్ఱం జాషువా కవితలే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు స్ఫూర్తి అని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శనివారం గుఱ్ఱం జాషువా 129 వ జయంతి సందర్భంగా నగరంపాలెం లోని అయన విగ్రహానికి జనసేన డివిజన్ అధ్యక్షులు దళవాయి కిషోర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి నివాళు లర్పించ్చారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ భావ కవితా మార్గంలో వెళ్తున్న కవితా ప్రపంచంలో పక్కకు జరిగి తన కవితలతో సామాజిక విప్లవాన్ని సృష్టించిన ప్రజాకవి జాషువా అంటూ కొనియాడారు. తాను తక్కువ కులంలో పుట్టాడన్న భావనతో చిన్నతనంలో ఎన్నో అవమానాలను అయన ఎదురుకున్నారన్నారు. తన కవితలతోనే కుల వివక్ష పై, అంటరానితనంపై యుద్ధం చేసిన పేదల స్ఫూర్తి ప్రధాత గుఱ్ఱం జాషువా అన్నారు. తాను ఎక్కడైతే అవమానాలు, చీత్కారాలు ఎదురుకున్నాడో అక్కడే సత్కారాలు అందుకున్న మహోన్నతమైన కవి విశారదుడు గుఱ్ఱం జాషువా అని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు కాటూరి శ్రీనివాస్ మాస్టారు, భూషయ్య డివిజన్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు, మాదాసు శేఖర్, కదిరి సంజీవ్, జడా సురేష్, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

కాలమే నిజాన్ని నిగ్గు తేలుస్తుంది!- మాజీ మంత్రి సురేష్

టంగుటూరు (శుభోదయం న్యూస్) : తిరుపతి లడ్డు ప్రసాదం పై జరుగుతున్న నిరాదార రోపణలపై మాజీ మంత్రి, పీఏసీ సభ్యులు, కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కాలమే నిజాన్ని నిగ్గ తేలుస్తుందన్నారు. శనివారం టంగుటూరులోని పోలేరమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు స్థానిక వైసిపి నాయకులు మాజీ ఎంబిసీ డైరెక్టర్ పుట్టా వెంకటరావు, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము ప్రభుదాస్, చిరంజీవి తదితర పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

మహాకవి గుఱ్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : కనిగిరి లో మహాకవి గుర్రం జాషువా గారి జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ కనిగిరి టౌన్ మండల అధ్యక్షులు మాసిపోగు బాబు మాదిగ గుంటూరు కిరణ్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు దాసు మాదిగ వెలిగండ్ల మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు గూడూరు శేఖర్ మాదిగ కుమ్మరి కుంట రాజు మాదిగ పల్లె మండల అధ్యక్షులు సుధీర్ మాదిగ గంగవరపు రోజెస్ మాదిగ కొండయ్య మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

ఆటో వాహన దారులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

తనకల్లు, (శుభోదయం న్యూస్): మండలంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఆటో డ్రైవర్లందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని తనకల్లు ఎస్సై గోపి నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా సూత్రాలను ఖచ్చితంగా పాటించాలని సూచించి ఆటోలకు సరైన రికార్డులు కలిగి ఉండాలని పరిమితి కి మించి ప్యాసింజర్లను తరలించిన, మద్యం సేవించి ఆటోను నడిపిన,

ఆటోలలో అతిగా సౌండ్ బాక్స్ లు శబ్దం వచ్చిన , అతివేగం గా ఆటో తొలినా వారిపై లాఠీ ఝులిపించక తప్పదన్నారు. అంతేకాకుండా వారిపై కేసులు నమోదుచేసి జరిమానా విదిస్తామన్నారు. తప్పనిసరిగా మద్యం సేవించాలనే కోరిక వస్తే వారి ఆటోను ఇంటివద్ద నిలిపి వారికి తోచినట్టు ఇతరులకు ఇబ్బంది లేకుండా ఉండచ్చు అన్నారు. అలా కాదని ఎవరైనా మద్యం సేవించి వాహనం తొలినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఒకనెల రోజుల్లో ఆటోలకి పీఎస్ నంబర్ కేటాయిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈయనతో సిబ్బంది వెంకటేష్ వున్నారు.

తిరుపతి లడ్డు ప్రసాదం పై సిబిఐ చేత విచారణ చేయించాలి

వైసిపి నాయకులు డిమాండ్....

తుగ్గలి, సెప్టెంబర్ 28 (శుభోదయం న్యూస్):తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం పై సిబిఐ చేత విచారణ చేయించాలని ఎంపీపీ ఏరా నాగప్ప జడ్పిటిసి పులికొండ నాయక్ లు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన అసత్య ఆరోపాల పై బాబు పాలన పై ప్రక్షాళన చేస్తూ రాష్ట్రంలోని దేవాలయాలలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించాలని పిలుపునివ్వడంతో మండల కేంద్రమైన తుగ్గలి లోనే చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం

పూజలు నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి లు తెలిపారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతనమోహన్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, హనుమంతు, నారాయణ నాయక్, జెడ్పిటిసి పులికొండ నాయక్, ఎంపీపీ ఎర్ర నాగప్ప, వైస్ ఎంపీపీ మల్లికార్జున్ రెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చాంద్ బాషా, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, కమల్, తదితరులు మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిపై ఇలాంటి ఆరోపణలు చేయడం తర్వాత సిట్ తో ఎంక్వయిరీ చేయిస్తున్నామని చెప్పడం, సిట్ అనే సంస్థ రాష్ట్రం ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందని అలా కాకుండా సి.బి.ఐ తో కానీ లేదా సుప్రీంకోర్టు జడ్జితో గాని ఎంక్వయిరీ చేయించాలని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే లేక రాసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు అట్లా బసిరెడ్డి, సుధాకర్ రెడ్డి, గిరి గేట్ల విష్ణువర్ధన్ రెడ్డి, భీమా నాయక్, రామాంజిని, జొన్నగిరి రఘు, రంజాన్, నాగిరెడ్డి, వడ్డే వెంకటరాముడు, ముక్కెళ్ల గిడ్డయ్య, రాంపురం గోవిందరాజులు, బద్రి, మామల కుంట సత్తప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులకు పనులకు భూమి పూజ...

తుగ్గలి సెప్టెంబర్ 28(శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన తుగ్గలి లో ని మెయిన్ రోడ్డు నుండి రాముల గుడి వరకు సిమెంట్ రోడ్డు వేసేందుకు సోమవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి ,శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి ,సర్పంచ్ రవి లు భూమి పూజ చేశారు. తుగ్గలి మెయిన్ రోడ్డు నుండి బీసీ కాలనీ కి వెళ్లే రోడ్డుకు సిమెంట్ రోడ్డు వేసే పనులకు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఇంకా ఎక్కడెక్కడ వేయాలో అన్నిచోట్ల సిసి రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు.

సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి
సర్పంచుల సంగం మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి..

దోమ, (శుభోదయం న్యూస్):దోమ సర్పంచులు గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు మూడు నెలల్లో ఇవ్వాలన్న హై కోర్ట్ అదేశాలు పాటించాలని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షుడు కె రాజిరెడ్డి, సంబంధిత జిల్లా స్థాయి అధికారులకువిజ్ఞప్తి చేశారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదని హనుమకొండ జిల్లా పరకాల మండలం లక్ష్మి పురం సర్పంచ్ అముదాలపల్లి మల్లేశం గౌడ్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఈ నెల 11 వ తేదీన తీర్పును వెలువరిస్తు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేస్తే యేడాది పొడువున బిల్లులు ఇవ్వక పోవడం ఏంటి అని హై కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.వాళ్ళు కాంట్రాక్టర్లు కాదు పనులకు బిడ్ లు వేసి దక్కించుకొరు కదా అని ప్రశ్నించి మూడు నెలల్లో దశల వారీగా బిల్లులు ఇవ్వాలనిరాష్ట్ర పంచాయతీ కమిషనర్ ఆదేశాలు ఇవ్వగా కమిషనర్ అక్కడి నుండి జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చి నిధులు కూడా రిలీజ్ అయినట్టు సమాచారం ఉందని ఇప్పటికీ వికారాబాద్ జిల్లాలో మండలాల వారీగా కనీసం కోర్టు ఆదేశాల మేరకు కూడా సర్పంచులకు బిల్లుల కోసం ఎంబి లు ఇతర డాక్మెంట్లు ఇవ్వాలని కూడా అడగక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని జిల్లా వ్యాప్తంగా మాజీ సర్పంచులు విమర్శిస్తున్నారు.అధికారులు స్పందించి మండలాల వారీగా సర్పంచుల బకాయిల వివరాలు సేకరించి బిల్లులు ఇవ్వాలని సర్పంచుల సంగం నాయకులు కె.రాజిరెడ్డి అధికారులను కోరుతున్నారు...

ఉచితాలతో వ్యవస్థలు నిర్వీర్యం..

అధికారం కోసం అన్నీ పార్టీలు ఉచిత పథకాలకు తెర తీయడం తో కమ్యూనిటీ వ్యవస్థలు అన్ని దెబ్బ తింటున్నయి అని పలు రాజకీయ పార్టీల నాయకులు పేర్కొంటున్నారు. అధికారం కోసం అన్ని రాజకీయ పార్టీలు విపరీతమైన ఉచిత హామీలతో విద్యా . వైద్యం.మౌలిక వసతుల కల్పన. వ్యవసాయం .విద్యుత్ .వంటి ప్రధాన వ్యవస్థలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందంటున్నారు .ఉచితాలతో కమ్యూనిటీ వ్యవస్థల అభివృద్ధి పనులకు ఆటంకం జరుగుతుంది. అని మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి అభిప్రాయ పడ్డారు.

ఖో- ఖో గేమ్ లో ప్రథమ బహుమతి సాధించిన
మోత్కూర్ ఉన్నత పాఠశాల బాలికలు.....

దోమ, (శుభోదయం న్యూస్):వికారాబాద్ జిల్లా కులక్చర్ల మండలం బండ వీల్కిచర్ల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన ఖో - ఖో జోనల్ గేమ్స్ అండర్ 14 బాలికల విభాగంలో మోత్కూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు బాలికలు మొదటి బహుమతిని సాధించారు. వీరు నాలుగు టీములపై పోరాడి చివరి సమయంలో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఈ నలుగురు అమ్మాయిలు జిల్లా స్థాయి గేమ్స్ కి ఎన్నికయ్యారు. ఎన్నికైన అమ్మాయిల పేర్లు పి.ప్రసన్న, డి. అర్చన,ఎస్.గౌతమి ఎం. పావని. ఈ గెలుపుకు కారణమైన , మాకు సహకరించిన మా పాఠశాల బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్ వారి ఉపాధ్యాయ బృందం బాలికలకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి గేమ్స్ కి ఎన్నిక కావాలని సూచించారు.

రూ. 27 లక్షల వ్యయంతో చెప్పటనున్న
సైన్స్ క్లబ్ మరియు తరగతి గదుల శంకుస్థాపన....

దోమ, (శుభోదయం న్యూస్):ఈరోజు దోమ మండలం దిర్సంపల్లి గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 27 లక్షల వ్యయంతో చేపట్టనున్న సైన్స్ ల్యాబ్ మరియు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది.

అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో
విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పుల పంపిణీ.....

దోమ, (శుభోదయం న్యూస్):అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దిర్సంపల్లి తండా(ఐలాబాద్ తండా) లో శనివారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల అభివృద్ధి అధికారి మహేష్ బాబు చేతుల మీదుగా కిట్స్ (బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహేష్ బాబు మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ వంతుగా సేవా చేయడం చాలా సంతోషమన్నారు. తండాలను ఎంచుకుని సేవచేయడం పెద కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కిట్స్ (బ్యాగులు, మ్యట్లు, చెప్పులు) పంపిణీ చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమలింగం, అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, ఎమ్మార్పి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500/-లకే
గ్యాస్ సీలిండర్ లబ్ధిదారులకు గుర్తింపు పత్రాల పంపిణీ...

దోమ, (శుభోదయం న్యూస్):దోమ మండలంలోని దిర్సంపల్లి గ్రామంలో ప్రజాపాలనలో బాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500/-లకే సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్లు పొందుతున్న మండలంలోని పలు గ్రామాలకు లబ్దిదారులకు గుర్తింపు పత్రాల పంపిణీ చేసిన డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అనంతరం రైతులకు రుణమాఫీ పై అవగాహన కల్పించారు..

భగత్ సింగ్ కి నివాళులు అర్పించిన
యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్

పటాన్చెరు(శుభోదయం న్యూస్):దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్ అని ఎండిఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువ

నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా పటాన్ చెరులోని ఎం డి ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటాన్ని ముందుకు నడిపించడంలో ఆయన చేసిన త్యాగం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో చందు,సంతోష్ ,ప్రెసిడెంట్ మధు మరియు ఎం పీ ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పెద్ద వార్తలు రాయాలి

దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సభలో

ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్

, హైదరాబాద్ (శుభోదయం న్యూస్): పేదల కోసం పెద్ద వార్తలు రాసి వెన్నుదన్నుగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్ర చైతన్య సభ సమావేశాలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రతి జర్నలిస్టు ఆత్మస్థైర్యంతో పనిచేస్తూ.. దళితుల సమస్యలపై

తమ కలం ను ఎక్కుపెట్టాలని సూచించారు. దళిత జర్నలిస్టులపై తీవ్రమైన వివక్ష కొనసాగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన చైతన్యంతో ముందుకు సాగుతూ.. అనునిత్యం అన్యాయాలను ప్రశ్నిస్తూ తమ కలాన్ని గలాన్ని ఎక్కుపెట్టాలని ఈ సందర్భంగా సూచించారు. దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఇప్పటికీ దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ లతోపాటు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు అందలేదని ఆయన అన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. వార్తల్లో చూడాల్సింది వాస్తవమని కులం కాదని కులవివక్షతను నిరంతరం నిర్మూలించేందుకు పోరాడాలని ఆయన అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆఫ్ కాస్ట్ కుల నిర్మూలన అనే పుస్తకమే దళిత జర్నలిస్టులకు మార్గదర్శకత్వం కావాలని ఆయన ఆకాంక్షించారు. దళిత జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్... దళిత జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తగ్గేదేలే అని తెలిపారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కళాకారుల ఆటపాటలను ఎంతో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులకు శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేత కోరొళ్ల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరా శోభన్,ఆంధ్రప్రదేశ్ బి ఎస్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధరణి కోట లక్ష్మీనారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షుడు ఈ.ఆర్ బాబురావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున దళిత జర్నలిస్టులు తరలివచ్చి సభను విజయవంతం చేశారు.

పాఠశాలకు ప్రింటర్..సౌండ్ పరికరాలు అందజేత

పాపన్నపేట, (శుభోదయం న్యూస్): మండల పరిధి లోని పొడిచన్ పల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన గంగుల రజనీకాంత్ రెడ్డి శనివారం ప్రింటర్ అందజేశారు.అలాగే గ్రామ ఉపాధ్యాయ బృందం పాఠశాలకు పోర్టబుల్ సౌండ్ సిస్టమ్ పరికరాలను అందజేశారు.ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాజిల్ హుస్సేన్,ఉపాధ్యాయ దాతలు సతీష్ గౌడ్,కనకరెడ్డి,రమేష్,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

మాతను దర్శించుకున్న..కమిషన్ చైర్మన్

పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శనివారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,లక్ష్మీనారాయణ,శంకర్ అమ్మవారిని దర్శించుకున్నారు.రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి శంకర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఘనంగా సన్మానం చేసి వారికి జ్ఞాపికను అందించారు.ఇందులో భాగంగా జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు,ఆర్డీవో రమాదేవి,ఆలయ ఈవో చంద్రశేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దేశం కోసం జీవితాన్నే అంకితం చేసిన వీరుడు భగత్ సింగ్

చిత్రంతో ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): భగభగ మండే అగ్నిఖనిక, విప్లవ వీరకిశోరం షాహిద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా సుద్ద ముక్కలను ఉపయోగించి 2రోజులు శ్రమించి భగత్ సింగ్ అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ 24 ఏళ్ల వయసులో నిండు నూరేళ్ల జీవితాన్ని ఆనందంగా ఉరికంబానికి అంకితం చేసిన మహా దేశభక్తుడు భగత్ సింగ్ అన్నాడు. అయన జన్మించిన ఈ రోజు మనకందరికి పండుగ రోజు అన్నారు. ఒకటే ఆవేదన భరతమాత నీ కోసం నేనేం చేయగలను నీ నుదుటిన సింధూరం చెరిగిపోకుండా నా రక్తాన్ని దర్పణంగా ఇస్తున్నా నా ఒంట్లో ఉన్న చివరి రక్తపు బొట్టు నీ కోసమే అన్న మహానీయుని మాట మరువొద్దన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో
విద్య ఉపాధి అవకాశాలపై పోరాడుదాం
సమాజ మార్పులో యువత ముందుండాలి
జిల్లా అధ్యక్షులు పెండ్యాల రమేష్.

రామగుండం:(శుభోదయం న్యూస్): బ్రిటిష్ సామ్రాజ్యవాద దాస్య శ్రుంకలాల నుండి భారతదేశాన్ని విముక్తం చేయడానికి 23 ఏళ్ల చిరుప్రాయంలోనే ప్రాణార్పణ గావించిన విప్లవ యోధుడు షహీద్ భగత్ సింగ్ అని పి వై ఎల్ జిల్లా జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్ అన్నారుభగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా స్థానిక పెద్దంపేట గ్రామంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా పెండ్యాల రమేష్ మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలను విఫలం చేసి ప్రజల ఐక్యతను నిలబెట్టాలని దృఢదీక్షతో షహీద్ భగత్ సింగ్ తన జీవితాంతం ఉద్యమించాడని వారు అన్నారు. భారత జాతీయవాదానికి వలసవాద వ్యతిరేక పోరాటానికి మతతత్వం కలిగించే ప్రమాదాన్ని ఆయన అర్థం చేసుకున్నారని వారు

అన్నారు. వలసవాదం లాగే మతతత్వం సైతం ప్రజలకు పెద్ద శత్రువు అంటూ తన సహచరులకు చెబుతుండే వారు అని అన్నారు. హిందూ, ముస్లిం వర్గాల కార్మికులు చేతులు కలిపి, మతోన్మాదులను ఐక్యంగా ఎదుర్కొన్న వైనాన్ని ఉదాహరించి న ఆయన.. సామాజిక విభజనను అధిగమించిన శ్రామిక వర్గ చైతన్యంతోనే ప్రజల ఐక్యత సాధ్యమని తేల్చి చెప్పాడని అన్నారు. పల్లెల్లో రైతులను, ఫ్యాక్టరీలోని కార్మికులను చైతన్య పరిచినప్పుడే దేశంలో సమ సమాజం సిద్ధిస్తుందని ఆయన కలలు కన్నాడని వారు అన్నారు. మతోన్మాద శక్తుల స్వార్థ రాజకీయాలను విఫలం చేసి ప్రజల ఐక్యతను నిలబెట్టాలని దృఢదీక్షతో షైన్ భగత్ సింగ్ తన జీవితాంతం ఉద్యమించాడని వారు అన్నారు. స్వాతంత్ర్య వీరులు కలలుగన్న సమ సమాజ నిర్మించడానికి తాత్విక చింతనను ఆయన పోరాట వారసత్వాన్ని కొనసాగించడమే సరైన పరిష్కారమని వారు అన్నారు. నేడు పాలకులు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో తొలగించడం బాధాకరమని వారు అన్నారు. నేడు పాలకులు భగత్ సింగ్ విగ్రహాన్ని పార్లమెంట్లో నెలకొల్పడంలో విఫలమయ్యారు అని వారు విమర్శించారు. పార్లమెంట్లో విగ్రహాన్ని పెట్టి భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకంలో చేర్చి విస్తృతంగా ప్రచారం చేయాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు నేటితరం యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని విద్యా ఉపాధి అవకాశాలపై పోరాటాలకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు బండి అశోక్ సతీష్ బానేష్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు ఆడేపు శంకర్ కోడిపుంజులు లక్ష్మి మార్త రాదక్క ఐ ఎఫ్ టు యు నాయకులు తుళ్ళ శంకర్ బొడ్డు లక్ష్మణ్ వెంకన్న నాతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు

.110 ఏళ్లకు వెంకటాపురం లో
ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు...

(నూగురు) వెంకటాపురం ములుగు జిల్లా(శుభోదయం న్యూస్):మండలంలోనిఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో జిఎస్పీ అత్యవసర సమావేశం జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిఎస్పీ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొంది వీరయ్య మాట్లాడుతూ బ్రిటిష్ హయాంలోనే, మద్రాస్ ప్రెసిడెన్సీలో భద్రాచలం, నూగూర్, వెంకటాపురం తాలూకాలో ఉండేద ని, భద్రాచలంలో విద్యార్థి ఉద్యమాల వలన ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఏ గిరిధర్ ఐఏఎస్ ఆనాటి జి ఎస్పి పోరాటాలకు చలించి భద్రాచలం కేంద్రంలో ఎస్ ఎం హెచ్ విద్యార్థులకు కాలేజీ వసతి గృహం మంజూరు చేసి భవనాలు నిర్మానాలకు, హాస్టల్ పదవ తరగతి విద్యార్థుల అందరికి ఎస్ ఎం హెచ్, విద్యార్థి, విద్యార్థులకు కాలేజీ లో సీట్లు కల్పిస్తూ, ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. 267జీవో ని అమలు చేయించారని అన్నారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీ తో పాటు డిగ్రీ కాలేజీ మంజూరు అయిందని అన్నారు.వెంకటాపురం మండల కేంద్రం లో, ఎస్ ఎం హెచ్ హాస్టల్స్ ను ప్రోత్సాహించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వెంకటాపురం మండల తహసీల్దార్ విద్యాలయాలను నిత్యం పర్యవేక్షణ చేయాలనీ కోరారు. సుమారు 110ఏళ్ల తర్వాత మంజూరు అయినా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎస్సి, ఎస్టీ, బిసి లతో అందరికి ఉపయోగ పడే కళాశాల అభివృద్ధి కి సహకరించవలసిందిగా కోరారు. 110ఏళ్ల తర్వాత వచ్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అన్ని వర్గాల ప్రజల కు ఉపయోగ పడుతుందని అన్నారు. పూర్వ కాలం నుండి నేటి తరం స్థానిక విద్యార్థి, విద్యార్థులందరు ఇప్పటి 180మంది విద్యార్థులు జాయిన్ అయినారని,జిల్లా పరిషత్ పాఠశాల ఎం ఈ ఓ తెలిపారు. త్వరలో ఎస్ ఎం హెచ్ వ్యవస్థ ను కూడా ప్రారంభం చేసి స్థానిక విద్యార్థిని, విద్యార్థులకు జి ఎస్పీ అండగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిఎస్పీ జిల్లా అధ్యక్షులు రెగ గణేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం 20వ డివిజన్ లో
బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్28, (శుభోదయం న్యూస్) దేశ వ్యాప్తంగా బీజేపీ సభ్యత్వం నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు రేపు బీజేపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ బూత్ లలో సభ్యత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పిలుపు మేరకు రామగుండం నియోజకవర్గం రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా 20వ డివిజన్ 234,235 పోలింగ్ బూత్ లలో ఈరోజు బీజేపీ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది



ఇంటింటికి వెళ్లి భారత ప్రధాని నరేంద్రమోదీ గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నరని ప్రజలకు వివరిస్తూ వారికి సెల్ ఫోన్ లో ఆన్ లైన్ ద్వారా బీజేపీ సభ్యత్వం ఇవ్వడం జరుగుతుంది ఇందులో భాగంగా గత పది హేను రోజులుగా డివిజన్ లోని బీజేపీ సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వం కార్డును ఇంటింటికి వెళ్లి అందజేయడం జరిగింది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్ సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ మాతంగి రేణుక నాయకులు కొమ్మ శ్రీనివాస్,మామిడి సంపత్,అడ్డూరి రాజేష్,కుమ్మరి మల్లేష్ పాల్గొన్నారు.

5వ డివిజన్ లో దొడ్డి కొమురయ్య కాలనీ
మహిళలకు భరోసా కల్పించిన రామగుండం
ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్

రామగుండం: సెప్టెంబర్28, (శుభోదయం న్యూస్):పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాగూర్ గారి ఆదేశాల మేరకుకాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వివిధ విభాగాల నాయకులతో కలిసి దొడ్డి కొమరయ్య కాలనీ మహిళలకు భరోసా కల్పించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్ గారురామగుండం

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిస్థానిక ఐదో డివిజన్లోని దొడ్డి కొమరయ్య కాలనీలో దాదాపుగా 25 సంవత్సరాలుగా ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలకు గత రెండు రోజులుగా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది వచ్చి వివరాలు సేకరించిన నేపథ్యంలో ఆందోళనకు గురవుతుండగా విషయం తెలుసుకున్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు వెంటనే వారి సతీమణి మనాలి ఠాకూర్ గారిని ఉదయం ఆ కాలనీకి పంపించి అక్కడ ప్రజల సమస్యను తెలుసుకువడం జరిగింది. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంభందిత అధికారులతో మాట్లాడుతానని చెప్పి, ఎలాంటి అధైర్యపడవద్దనిఎవరెన్ని అసత్యాలు చెప్పినా విని ఆందోళన చెందవద్దని తప్పకుండా మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ ఎండీ. ముస్తఫా, బిసి సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్, లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, దబ్బేట సదానందం లతో పాటు అధిక సంఖ్యలో కాలనీ మహిళలు ఉన్నారు.

ఐ ఎన్ టి యు సి లో సింగరేణి సర్వేయర్ల భారీ చేరికలు

గోదావరిఖని టౌన్: సెప్టెంబర్28, (శుభోదయం న్యూస్)ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ గారి నాయకత్వం పై నమ్మకంతో ఐఎన్టియుసి చేసే పోరాటాల కు ఆకర్షితులై రామగుండం రీజియన్ 3 ఏరియా ల నుండి దాదాపు 20 మంది ఐ ఎన్ టి యు సి లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ గారు వారికి సాదరంగా కడువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న సర్వేయర్ల సమస్యల పై చర్చించారు. జాయిన్ అయిన వారిలో గణేష్ , రాము , తిరుపతి , సతీష్ , శ్రీధర్ బాబు , సమ్మా నాయక్ , నరేందర్ , భరత్ , రాజు , మహేందర్ , యాదగిరి , వెంకటరెడ్డి , రాజ నరసింహ రెడ్డి , రమేష్ , వెంకటేష్ %=+%-2 సెక్రెటరీ అవినాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి గౌడ్ , జనరల్ సెక్రెటరీ అక్రం , జిల్లా అధ్యక్షులు దాస్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , శంకర్ నాయక్ , ఆర్ జి-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం , ఆర్ జి -2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి , సంపత్ రెడ్డి , సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు. లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ గారు వారికి సాదరంగా కడువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న సర్వేయర్ల సమస్యల పై చర్చించారు. జాయిన్ అయిన వారిలో గణేష్ , రాము , తిరుపతి , సతీష్ , శ్రీధర్ బాబు , సమ్మా నాయక్ , నరేందర్ , భరత్ , రాజు , మహేందర్ , యాదగిరి , వెంకటరెడ్డి , రాజ నరసింహ రెడ్డి , రమేష్ , వెంకటేష్ -2 సెక్రెటరీ అవినాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి గౌడ్ , జనరల్ సెక్రెటరీ అక్రం , జిల్లా అధ్యక్షులు దాస్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , శంకర్ నాయక్ , ఆర్ జి-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం , ఆర్ జి -2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి , సంపత్ రెడ్డి , సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రభావిత గ్రామాలలో వీటీస్ ని
ఉచితంగా నిరుద్యోగ యువతకు ఇవ్వాలి
బిజెపి పెద్దపల్లి పార్లమెంటు కో కన్వీనర్
గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ డిమాండ్



రామగుండం: సెప్టెంబర్28, (శుభోదయం న్యూస్) సింగరేణి ప్రభావిత గ్రామాలలో నిరుపేద యువతకు సింగరేణి ఇచ్చే వీటీసీని సైతం వదలని అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు అటు మంథని ప్రాంతంలో ఇటు రామగుండం నియోజకవర్గంలో అవినీతిని బాహ టంగా ప్రదర్శిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగరేణి ప్రభావిత గ్రామాలలో నిరుద్యోగ యువతకు ఉచితంగా వీటిసి ట్రైనింగ్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సింగరేణి యాజమాన్యం అధికార పార్టీ నాయకుల చేతివాటం అవినీతి తో పేద యువతను దళారులు దోసుకుంటున్న పట్టించుకోని సింగరేణి అధికారులు అసలే నిరుద్యోగం సింగరేణిలో కాంట్రాక్ట్ బేసిస్ ఉద్యోగం ఏది చేయాలన్నా వీటీఎస్ అవసరం దానికి సింగరేణి ప్రభావిత గ్రామాలలో ఉచితంగా వీటిసి ఇస్తున్నామని సింగరేణి అధికారులు చెప్పుకుంటున్నప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు దళారులు పేద యువతను ఆసరాగా చేసుకొని అనేక అవినీతికి పాల్పడుతున్నారు దీనిపై సింగరేణి అధికారులు కఠినంగా వ్యవహరించి పేద యువతకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం దీనిని ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువతను అందరిని క్రోడీకరించి యువతకు న్యాయం జరిగేలా సింగరేణి ఆర్జీ వన్ కావచ్చు ఆర్జి టు ఆర్జీటి 3 జిఎం ఆఫీస్ లను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అదేవిధంగా స్థానిక యువతకు అవకాశాల పేరిట అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతూ అవినీతికి పాల్పడుతూ గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా యువతను దోచుకోవడానికి స్థానికులకు ఉద్యోగాలని పోరాటాలు చేస్తున్నారు దాన్ని సింగరేణి అధికారులు ఎక్కడికి అక్కడ అవినీతి జరగకుండా నిర్మూలించాల్సిన బాధ్యత సింగరేణి అధికారులపై సంబంధిత కంపెనీలపై కంపెనీలో ప్రధాన పాత్ర పోషిస్తున్నటువంటి అధికారులు అందరూ ఏ నాయకుడైన ఏ పార్టీ నాయకుడైన డబ్బులు తో ఉద్యోగం పెట్టిస్తానంటే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నా.

విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగిన
భగత్ సింగ్ జయంతి వేడుకలు....

తుగ్గలి, సెప్టెంబర్ 28 (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం పరిధిలోని పెండేకల్ ఆర్ ఎస్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పాఠశాల హెడ్మాస్టర్ కె నరేంద్ర ప్రసాద్ పిజికల్ డైరెక్టర్ పాండు రంగ రాజు నేత్రుత్వంలో శనివారం మండల సీపీఐ కార్యదర్శి షేక్ సుల్తాన్ బాషా సీపీఐ జిల్లా సీపీఐ కార్యవర్గ నాయకులు నభి రసూల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117జయంతి వేడుకలు ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా హాజరయ్యి పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో భారత స్వాతంత్ర్య సమరయోధులు కీ.శే.భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు నభి రసూల్. షేక్. సుల్తాన్ భాషా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమం కోసం చిన్న వయసులోనే బ్రిటిష్ వారి వ్యతిరేఖ చర్యలకు వ్యతిరేఖంగా పోరాటం చేసేందుకు ధర్నాలు మౌన పోరాటాలు కాదని, అతివాద పద్ధతిలోనే ప్రజా తిరుగుబాటు చర్యలే ముఖ్యమని బ్రిటీషర్లకు

వ్యతిరేకంగా పోరాడి 1924 సంవత్సరంలో రైలు మీదకి పొగబాంబులు వేసి తనకు బ్రిటీషర్లపై ఉన్న వ్యతిరేఖతను తెలియజేసి, 1929లో రావాలని తెలియజేసారు.తన 24 ఏళ్ల వయసులో తన మిత్రులైన సుఖ్ దేవ్. రాజ్ గురు లు బ్రిటిష్ వారి ఉరి కొయ్యలకు అషువులు భాషిన వీర యోధులు భగత్ సింగ్ అని ఆయన ఆధర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని రేపటి భారత పౌరులుగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు జీవితం లో ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు సీపీఐ సీనియర్ నాయకుడు ఫోటో వెంకటేష్.పెండేకల్ ఆర్ ఎస్ శాఖ కార్యదర్శి సూరా రెడ్డి.రాంకొండ శాఖ కార్యదర్శి మద్దిలేటి.ఏ ఐ వై ఎఫ్ తుగ్గలి మండల అధ్యక్షులు చిరంజీవి.ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి కె.వినోద్.సీపీఐ మండల సహాయ కార్యదర్శి కాశినాథ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నల్సా హెల్ప్ లైన్ నెంబర్ 15100 ను ఉపయోగించుకోండి

నరసరావుపేట, (శుభోదయం న్యూస్): ఉచిత న్యాయ సేవలు కొరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క జాతీయ జాతీయ న్యాయ సహాయ సంస్థ నల్సా యొక్క అధికారిక నెంబర్ 15100 ను వినియోగించుకోవాల్సిందిగా నర్సరావుపేట మండల న్యాయ సేవధికారి సంస్థ చైర్మన్ పదమూడో ఆదనపు జిల్లా న్యాయధికారి ఎన్ సత్య శ్రీ శనివారం ప్రకటనలో కోరారు. ఈ నెంబర్ను జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క ఆదేశాలతో సమాజంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు.రైల్వే స్టేషన్లో ,బస్ స్టేషన్లు ,మెట్రో స్టేషన్లో, టాక్సీ స్టాండ్లు ,లేబర్ చౌకులు,కోర్టు ఆవరణ కోర్టు లోపల బ్లాక్ డెవలప్మెంట్ కార్యాలయాలు, తాసిల్దార్, పంచాయతీ కార్యాలయాలు పోస్ట్ ఆఫీస్ లో పాఠశాలలో కళాశాలలో విద్యాసంస్థలు క్లినిక్లు వైద్యశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు స్థానిక మార్కెట్లు , కోర్టు నోటీసు బోర్డులలో ప్రజల సౌకర్యార్థం ఈ నెంబర్ను విస్తృతస్థాయి ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెంబర్ ను అవసరమైన ప్రజలు సద్వినియోగపరుచుకోవాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ప్యానల్ న్యాయవాదులు,పారా లీగల్ వాలంటీర్లతో పై అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఘనంగా ముగిసిన రెండు రోజుల
బోధనేతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఈ నెల 21నాడు మరియు 28నాడు సిబిఐటి కళాశాలో ఎమ్ సి ఎ విభాగ ఆధ్వర్యం లో జరిగిన రెండు రోజుల బోధనేతర సిబ్బంది కి "డిజిటల్ అక్షరాస్యత మరియు సాంకేతిక సాధికారత" శిక్షణ కార్యక్రమం ఈ రోజు ఘనం గా ముగిసింది. ఈ రెండు రోజుల కార్యక్రమంలో చాట్ జి పి టి, ఓపెన్ సోర్స్ సాఫ్ట్ వేర్ మరియు సైబర్ భద్రతపై శిక్షణ కార్యక్రమం జరిగింది. చాట్ జి పి టి గురుంచి డాక్టర్ జి ఇందిర , మరియు ఓపెన్ సోర్స్ సాఫ్ట్ వేర్ గురుంచి డాక్టర్ జి వనిత శిక్షణ ఇచ్చారు. వాసవి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ లో సీనియర్ ఆచార్యుడు డాక్టర్ జితేంధర్ రెడ్డి,సైబర్ భద్రతపై విపులంగా వివరించారు. తరువాత జరిగిన ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు ముఖ్య అతిధి గా పాల్గొని ఇటువంటి కార్యక్రమాలు మనము నిత్య విద్యార్థి గా ఉంచుతాయిని తెలిపారు. ఈ సాంకేతిక యుగంలో మన విద్యార్థుల ఎంతో చురుకుగా ఉంటున్నారు. మనమందరం నిత్యం డిజిటల్ ప్రపంచం రోజువారీ జీవితంలో ఎక్కువగా కలిసిపోతున్నందున, డిజిటల్ అక్షరాస్యత అవసరం. సాంకేతిక విద్య డిజిటల్ అక్షరాస్యతను పెంచుతుంది, వ్యక్తులు డిజిటల్ పరికరాలు, సాఫ్ట్‌వేర్ మరియు ఆన్‌లైన్ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలిని తెలిపారు. ఈ కార్యక్రమ ర్వహణకర్త డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ ప్రసంగిస్తూ ప్రతి కళాశాలకు బోధనా మరియు బోధనేతర సిబ్బంది చక్రాలు లాంటివాళు. ఈ ఇద్దరు యొక్క కృషి విద్యార్థి భవిషత్తు కు పునాది వేస్తోందిని తెలిపారు. ఎమ్ సి ఎ విభాగాధిపతి డాక్టర్ జి ఇందిర గారు ప్రసంగిస్తూ కళాశాలో సిబ్బంది కి శిక్షణ కార్యక్రమ నిర్వహణ లో ఎప్పుడు మేము ముందువుంటాము మరియు భవిషత్తు లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహణకు చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇతర అధ్యాపకులు డాక్టర్ ఎమ్ రాంచందర్, శ్రీ బి. శ్రీనివాస్ ఎస్. పి. కుమార్ శ్రీ రాంబాబు పోటాబత్తుల, శ్రీ కొండల్ రెడ్డి , శ్రీమతి టి ప్రవీణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలలో మానసిక దృఢత్వం పెంపొందించాలి

పరిగి, (శుభోదయం న్యూస్):పిల్లలను మార్కులు, ర్యాంకులు అంటూ చదువుల పేరిట మానసికంగా నిర్భంధించవద్దని, చదువు పట్ల కోరిక కలిగేలా ప్రేరణ ఇవ్వాలని, పిల్లల అభ్యాసన నైపుణ్యాలను గుర్తించి వారి మానసిక స్థాయికి తగినట్టుగా సాధన పద్ధతులు పాటించాలని, పూర్తి ఆత్మ విశ్వాసంతో చదువుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. శనివారం పరిగిలోని స్థానిక లక్ష్మి శ్రీనివాస బాంక్వెట్ హాలులో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైండ్ పవర్ పై విద్యార్థులు మానసిక సమస్యలు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువే సమయంలో

విద్యార్థులలో పెరుగుతున్న మానసిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు విద్యాపరమైన లోపాలు సరిచేసుకొని ఆసక్తితో ప్రశాంతంగా చదువుకు సిద్ధం అయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల మనోబలాన్ని పెంచి సానుకూల దృక్పథంతో ప్రణాళికా పద్ధతులు పాటించి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని అందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి స్టడీ టిప్స్ ప్రయోగాత్మక పద్ధతులు సూచించారు. పిల్లలలో దాగివున్న శక్తి సామర్థ్యాలను బలపరిస్తే వారు ఆటలు మరియు ఇతర అంశాలతోపాటు చదువులో ముందుకు వెళ్లగలరని అన్నారు. పిల్లల మైండ్ యాక్టీవ్ ఉండేందుకు షార్ప్ గేమ్స్ తో పాటు శారీరక శ్రమను కలిగించే ఆటలు నేర్పించాలని, పిల్లలు ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్స్ కి బానిసలుగా

మారే ప్రమాదాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు. ఈ సంధ్భంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి మెమరీ కాంటెస్ట్ 2024 మరియు మెమరీ గేమ్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డు లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులలో మానసిక ఆరోగ్యం సమస్యలతో బాధపడేవారికి హెల్ప్ లైన్ నెంబర్ 9440488571 అందుబాటులో ఉందని తెలిపారు, ఈ హెల్ప్ లైన్ ప్రతి రోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు అందుబాటులో ఉంటుందని సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ కరీం తెలిపారు. అనంతరం పిల్లలలో వినోదం తోపాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు అంతర్జాతీయ మెజీషియన్ రామ కృష్ణ ప్రదర్శించిన మ్యాజిక్ షో అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక నవభారత హైస్కూల్, ఇండస్ వ్యాలీ హైస్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, ది డెఫడిల్ హైస్కూల్, ప్రగతి హైస్కూల్,డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి హైస్కూల్, మరియు వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్ కు ఆ ధైర్యం లేక చిన్నగా జారుకున్నాడు, అంతేగా, బీజేపీ మంత్రి

అమరావతి,: వైసీపీ అధినేత వైయస్ జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకుని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తనను కావాలనే తిరుమలకు పంపించలేదని, తాను తిరుమల వెళ్లకుండా పోలీసులు నోటీసులు జారీ చేశారని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని మాజీ సీఎం జగన్ శుక్రవారం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. జగన్ ఆరోపణలపై ఇప్పటికే కూటమి ప్రభుత్వంలోని మంత్రులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. జగన్ ఆరోపణలను టీడీపీ, జనసేన నాయకులు ఖండించారు. ఇప్పుడు జగన్ విషయంలో బీజేపీ ఎంట్రీ ఇచ్చింది. జగన్ కావాలనే తిరుమల పర్యటన రద్దు చేసుకొని కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. ధర్మవరంలో మీడియాతో మాట్లాడిన మంత్రి సత్య కుమార్ మాజీ సీఎం జగన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమలలో డిక్లరేషన్ పై సంతకం చేసే ధైర్యం లేక జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. తిరుమలకు వెళ్లే ధైర్యం లేక మాపైన జగన్ ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శ్రీవారి లడ్డు ప్రసాదంలో వినియోగించే నెయ్యి విషయంలో జగన్ పచ్చి అబద్దాలు చెబుతున్నారని ఆంధ్రప్రదేశ్ మంత్రి, బీజేపీ నాయకుడు సత్యకుమార్ ఆరోపించారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన బాబాయ్ వైవీ. సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్ అయ్యారని, ఆ తర్వాత జగన్ కు అత్యంత సన్నిహితుడు భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ అయ్యారని మంత్రి సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు. ఆ సందర్భంలో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఏవీ. ధర్మారెడ్డిని టీటీడీ ఈవోగా నియమించారని, ఆ సమయంలోనే శ్రీవారి లడ్డు తయారు చేయడానికి కల్తీ నెయ్యి ఉపయోగించారని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. మాజీ సీఎం జగన్, వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఏవి ధర్మారెడ్డిని ఆ వెంకటేశ్వరస్వామి ఎట్టి పరిస్థితుల్లో క్షమించరని, త్వరలోనే ఆ దేవుడు వీళ్లకు సరైన శిక్ష విధిస్తారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వాళ్ళు ఎవ్వరు కూడా శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కేసు నుండి తప్పించుకోలేరని, అందరికీ సరైన శిక్ష పడుతుందని మంత్రి సత్యకుమార్ అన్నారు. జగన్, వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలపై ఇప్పటికే టీడీపీ, జనసేన నాయకులు కౌంటర్ ఇవ్వడంతో ఇప్పుడు బీజేపీ మంత్రి సత్యకుమార్ కూడా ఘాటుగా జగన్ కు కౌంటర్ ఇవ్వడంతో కథ రసవత్తరంగా మారుతుంది.

నేపాల్‌లో వరదల బీభత్సం.. 39 మంది మృతి

ఖాఠ్‌మాండూ: నేపాల్ బీభత్సం సృష్టించాయి. నేపాల్‌లో గతకొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎనిమిది జిల్లాల్లో దాదాపు 39మంది మరణించారు. సుమారు 11మంది గల్లంతైనట్లుగా అధికారులు పేర్కొంటున్నారు. ఆకస్మిక వరదలు పోటెత్తడంతో దేశంలోని అనేక ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. ఈ వరదలు మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని విపత్తు ప్రతిస్పందన అధికారులు హెచ్చరిస్తున్నారు. వరదలు పోటెత్తుతుండటంతో ఖాఠ్‌మాండూలో 9మంది, లలిత్‌పూర్‌లో 16 మంది, భక్తపూర్‌లో ఐదుగురు, కవ్రేపాలన్‌చౌక్‌లో ముగ్గురు, పంచతార్, ధన్‌కూటాలో ఇద్దరు, ఝాపా, ధాడింగ్‌లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. 226 ఇళ్లు పూర్తిగా నీటమునిగిపోయాయని, బాధిత ప్రాంతాల్లో దాదాపు 3,000 మంది భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని అధికారులు వెల్లడించారు. నేపాల్ సాయుధ పోలీసు దళానికి చెందిన 1,947 మంది భద్రతా సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. వరద ప్రభావ ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి 23 రాఫ్టింగ్ బోట్లను సిద్ధం చేశారు. ఇప్పటి వరకు 760 మందిని రక్షించినట్లుగా వెల్లడించారు.

బిహార్‌కు తీవ్ర వరద ముప్పు..

పొరుగు దేశం నేపాల్‌ను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. కాగా ఈ ప్రభావం బిహార్‌పై పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ నుంచి కొన్ని నదులు బిహార్‌లోకి ప్రవహిస్తాయి. ఆ నదులకు వచ్చే ఆకస్మిక వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను ముంచెత్తే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పశ్చిమ, తూర్పు చంపారన్, సీతామర్హి, షెయోర్, ముజఫర్‌పూర్, గోపాల్‌గంజ్, సివాన్, సరన్, వైశాలి, పట్నా, జెహనాబాద్, మధుబని, భోజ్‌పూర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఆయా జిల్లాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కోసి, గండక్ నదులు ఉప్పొంగుతుండటంతో జలవనరుల శాఖ ఇప్పటికే వరద హెచ్చరికలు జారీ చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా గండక్ నదిపై ఉన్న వాల్మీకినగర్ బ్యారేజీలో కొన్ని గేట్లను ఎత్తి 6.87 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు పేర్కొంది.

ఇజ్రాయిల్ అంతటా "హై అలర్ట్"..
హిజ్బుల్లా చీఫ్ మరణంతో మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తత..

హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా ఇజ్రాయిల్ వైమానిక దాడుల్లో మరణించినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ ఈ రోజు చెప్పింది. బీరూట్‌లో జరిగిన దాడిలో అతను మరణించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, నస్రల్లా మరణం తర్వాత ఇజ్రాయిల్ హై అలర్ట్‌లోకి వెళ్లింది. దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ప్రజలు అలర్ట్‌గా ఉండాలని ఇజ్రాయిల్ మిలిటరీ శనివారం తెలిపింది. నస్రల్లా మరణం హిజ్బుల్లా చర్యల్ని మార్చడానికి కారణమవుతుందని ఇజ్రాయిల్ ఆర్మీ ఆశిస్తోంది. నస్రల్లాను చంపిన తర్వాత ఇజ్రాయిల్ ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ నదవ్ షోషాని మీడియా సమావేశంలో అన్నారు. అయితే, ఇరాన్ మద్దతు కలిగిన హిజ్బుల్లాను మరింత నాశనం చేయడానికి ఇంకా సమయం పడుతుందని ఆయన అన్నారు. ఒక ఏడాది కాలంలో హిజ్బుల్లా తమపై దాడులు చేయడాన్ని చూశానమని అన్నారు. ఇప్పటికే దేశంలోని చాలా ప్రాంతాలు హై అలర్ట్‌లో ఉన్నాయని చెప్పారు. ఈరోజు జరిగిన దాడిలో హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హతమయ్యారని ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్ చెప్పడంతో దేశానికి ముప్పు కలిగించే ఎవరినైనా లక్ష్యంగా చేసుకుంటామని ఇజ్రాయిల్ ఆర్మీ చీఫ్ ప్రతిజ్ఞ చేసింది. నస్రల్లాతో పాటు సదరన్ ఫ్రంట్ కమాండర్ అలీ కర్కీని కూడా చంపేశామని ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ ధ్రువీకరించినట్లు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈ పరిణామాలతో మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది.

ఇరాన్ హై అలర్ట్.. సురక్షిత ప్రాంతానికి సుప్రీమ్ లీడర్

టెహ్రాన్: పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. లెబనాన్ సరిహద్దుల్లో హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులతో హెజ్‌బొల్లాకు భారీ నష్టం సంభవిస్తోంది. దక్షిణ బీరుట్‌లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై శుక్రవారం జరిపిన దాడుల్లో మిలటరీ గ్రూప్ అధిపతి హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ ఆర్మీ ధ్రువీకరించింది. అయితే నస్రల్లా మరణ వార్తలపై హెజ్‌బొల్లా కానీ, లెబనాన్ కానీ ఇంకా స్పందించలేదు. ఇదిలా ఉండగా దాడుల విషయంలో ఇజ్రాయెల్ సైన్యం దూకుడు ప్రదర్శిస్తున్న వేళ.. ఇరాన్ అప్రమత్తమైంది. తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని దేశంలోని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ఆయనకు భద్రతా ఏర్పాట్లను కూడా పెంచినట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాకథనాలు పేర్కొన్నాయి. నస్రల్లాను అంతమొందించినట్లు తీయ మీడియా ఇజ్రాయెల్ ప్రకటించిన తర్వాత.. తదుపరి చర్యపై లెబనాన్, హెజ్‌బొల్లా, ఇతర ప్రాంతీయ గ్రూపులతో ఇరాన్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

అసందర్భ వ్యాఖ్యలు



బాలివుడ్ నటి, భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ సభ్యురాలు కంగనా రనౌత్ ఇతరులమీద చేస్తున్న విమర్శల ప్రభావం ఏపాటిదో తెలియదు కానీ, తన దూకుడు వ్యాఖ్యలతో పార్టీకి మాత్రం నష్టం చేస్తున్నారు. రద్దయిన సాగుచట్టాలను తిరిగి తీసుకురావాలంటూ ఆమె చేసిన కొన్ని వరుస వ్యాఖ్యలమీద గురువారం హర్యానా బీజేపీ ప్రతినిధి విరుచుకుపడిన తీరు చూసినప్పుడు, ఈ హిమాచల్ ప్రదేశ్ మండీ ఎంపీ వ్యాఖ్యలతో హర్యానా రైతులకు బాగా మండిందని స్పష్టంగా అర్థమవుతుంది. హర్యానాని కాంగ్రెస్ వశం చేసుకోవడానికి మీరొక్కరు చాలు అని పార్టీ అభిమాన నెటిజన్లు ఆమెను వెంటాడుతున్నారు. పదిరోజుల్లో హర్యానాలో ఎన్నికలు ఉండగా ఆమె ఈ వ్యాఖ్యలతో ఏడాదిపాటు సాగిన సాగుచట్టాలవ్యతిరేక ఉద్యమాన్ని రైతులకు మళ్ళీ గుర్తుచేశారు. ఆ కాలంలో బీజేపీ పెద్దలంతా తమపట్ల ఎంత అమానుషంగా వ్యవహరించారో, ఎంతగా చులకనచేశారో రైతులకు గుర్తుకొచ్చి ఉంటుంది. మూడు వ్యవసాయచట్టాల విషయంలో పాలకుల అలనాటి కాఠిన్యానికి కంగన ఓ బలమైన ప్రతీక కనుక బీజేపీ ఇంతగా భయపడటం సహజం. గతంలో బీజేపీ అధినాయకులు సదరు చట్టాలపై వెలిబుచ్చిన అభిప్రాయాలకు, ఇప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు భిన్నమైనవేమీ కావు. ఆర్థికంగా బలంగా ఉన్న కొన్ని రాష్ట్రాలకు చెందిన కొద్దిమంది రైతులు మాత్రమే ఈ మూడుచట్టాలను వ్యతిరేకిస్తున్నారని, దేశవ్యాప్త రైతుల ప్రయోజనాలను రైతుల ముసుగులో ఉన్న కొన్ని దుష్ట శక్తులు బలిపెడుతున్నాయని వారు అప్పట్లో వాదించారు. ఖలిస్తానీ తీవ్రవాదులు ఉద్యమంలో వచ్చిచేరారన్న విమర్శలు సైతం చేశారు. రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో మకాం వేసుకొని, ఎండకు ఎండుతూ వానకూ తడుస్తూ పోరాడుతూంటే సమస్త వ్యవస్థలూ సహాయ నిరాకరణ చేశాయి, విరుచుకుపడ్డాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖింపూర్‌లో కేంద్రమంత్రి కుమారుడు రైతులమీదకు తన కారుపోనిచ్చి కొందరి ప్రాణాలు తీసిన ఘటన దేశాన్ని కుదిపేసింది. రైతుల నిరసనను కేంద్రపాలకులు తమపై తిరుగుబాటుగా, భావిస్తున్నారనేందుకు ఇటువంటి అనేక ఉదాహరణలు ఆ కాలంలో ఉన్నాయి. ఆ పోరాటాన్ని అణచివేసేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో, ముంచుకొస్తున్న పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో ఓటమి భయంతో ఆ చట్టాలను రద్దుచేస్తున్నట్టుగా ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రం వాటిని ఉపసంహరించుకున్నప్పటికీ, ఏడాదిపాటు సాగిన ఆ పోరాటాన్ని రైతులు గుర్తుంచుకుంటారు. ఆ కాలంలో నిరసనకారులను ఉగ్రవాదులుగా, దానిని ఖలిస్తానీ ఉద్యమంగా అభివర్ణించిన కంగనా రనౌత్ వంటివారిని మరీనూ. అప్పటి అవమానాలను ఎన్నేళ్ళయినా మరిచిపోరనడానికి ఈ ఏడాది జూన్‌లో కంగనమీద చండీగఢ్ విమానాశ్రయంలో ఒక సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ చేసిన దాడి ఓ ఉదాహరణ. సాగుచట్టాలకు వ్యతిరేకంగా రైతుల ఉద్యమం అలాగే కొనసాగితే భారత్‌లోనూ బంగ్లాదేశ్ తరహా పరిస్థితులు తలెత్తవని కంగన మరో వ్యాఖ్యచేశారు. మళ్ళీ సాగుచట్టాల ఊసుతెచ్చి, పార్టీ ఒత్తిడిమేరకు వెనక్కుతీసుకొని, ఆమె క్షమాపణలు కోరుతూండవచ్చు, అది ఆమె వ్యక్తిగత అభిప్రాయమంటూ పార్టీ కూడా చేతులుదులుపుకొనే ప్రయత్నం చేస్తుండవచ్చు. కానీ, మూడోమారు అధికారంలోకి రావాలనుకుంటున్న బీజేపీకి జాట్లు ఇప్పటికే దూరమైనారని విశ్లేషణలు వెలువడుతున్నాయి. మహిళా మల్లయోధుల ఉద్యమం పట్ల కేంద్రప్రభుత్వ వైఖరి కూడా ఇందుకు దోహదం చేసింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కంగన వ్యాఖ్యల ప్రభావం ఏ మేరకు ఉంటుందన్నది వేరే విషయం. కానీ, గతంలో బీజేపీ ప్రతినిధి ఒకరు ఓ టీవీ చర్చలో మహమ్మద్ ప్రవక్తమీద దూకుడు వ్యాఖ్యలు చేసి దౌత్యసమస్యలు తెచ్చిపెట్టిన ఉదాహరణ కూడా ఉన్నది కనుక కంగనవంటివారిని కంట్రోల్‌లో ఉంచడం అందరికీ మంచిది.

ప్రజాక్షేమమే పాలకుల పరమావధి

ఏ కాలంలోనైనా ప్రజలు పాలకుడిని బట్టే ఉంటారని మన ప్రాచీన రాజనీతి బోధిస్తున్నది. అందుకే పెద్దలు "యథా రాజా తథా ప్రజాః" అన్నారు. అంటే పాలకుడు ధర్మబద్ధంగా ఉంటే ప్రజలు కూడా ధార్మికంగా నడుచుకుంటారు. పాలకుడు అవినీతికి పాల్పడితే ప్రజలు కూడా వెధవ ఆలోచనలు చేస్తుంటారు. ప్రజలు ఎప్పుడూ పాలకుడిని గమనిస్తూనే ఉంటారు. అందుకే బాధ్యత కలిగిన పాలకుడు పాలు తాగుతున్న పిల్లి తనని ఎవరూ గమనించడం లేదనుకున్నట్లు ఉండకూడదన్నది పెద్దల మాటలోని ఆంతర్యం. అంతేకాదు కోట్లాది ప్రజల బాగోగులను పట్టించుకోవడానికి భగవంతుడే పాలకుడిలో ప్రవేశించి అధికార స్థానంలో ఉన్నట్లుగా పద్ధతి గల పాలకుడు భావిస్తూ ఉండాలి. భారతీయ ధర్మశాస్త్రాలు "నా విష్ణుః పృథివీ పతిః" అని చెప్పడంలోని ఉద్దేశం అదే. కోటానుకోట్ల ప్రజల సంక్షేమాన్ని గురించి ఆలోచించి వాళ్ళని ఆదుకునే శక్తి, బుద్ధి, అవకాశం, అధికారం అందరికీ అంత తేలిగ్గా లభించవు. లభించిందంటే, ఆ వ్యక్తిలో దైవాంశ ఉంటే తప్ప అది జరగదు. అది తెలియక తమోగుణం పేట్రేగి స్వార్థంతో రాక్షసాంశను ప్రదర్శించిన పాలకుడు అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజల సంపదను ఆస్తులను కాపాడకపోగా వాటిని దిగమింగటానికి ప్రయత్నిస్తాడు. అది చాలా దురదృష్టం. ప్రాచీన భారతీయ ధర్మ శాస్త్రాల్లోని ఆలోచన, తత్వం తెలిసి వాటి మీద అపారమైన భక్తి ప్రపత్తులు, విశ్వాసం కలిగిన వాళ్ళు భగవంతుడు కల్పించిన అధికార రూప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చరిత్ర పురుషులుగా మిగిలిపోతారు. శ్రీకృష్ణదేవరాయల లాంటి వారిని ఇన్ని శతాబ్దాలు గడిచినా నేటికీ ప్రజలు మర్చిపోకుండా ఆయన పేరుతో ఉత్సవాలు జరుపుకోవడంలో ప్రధాన కారణం ఆయన తన అధికారాన్ని సద్వినియోగం చేసుకోవడమే. అలాకాకుండా అంది వచ్చిన అవకాశాన్ని దురహంకార, దుర్నీతులతో దుర్వినియోగం చేసుకున్నవాళ్లు నియంతలుగా, నికృష్టులుగా వర్తమాన, భావితరాల ఛీత్కారాలతో కాలగర్భంలో కలిసిపోతారు. అందుకే ఏ పాలకుడైనా ఏ కాలంలోనైనా అవలంబించవలసిన విధానం మొదటిదే. నాటి రాచరికపు వ్యవస్థలో ఉన్న రాజులు గానీ, నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న పాలకులు గాని ఎల్లవేళలా ప్రజా సంక్షేమాన్ని గురించి ఆలోచిస్తూ అభివృద్ధే పరమావధిగా ప్రజాభిప్రాయాన్ని మన్నించాలి తప్ప, అధికార మదంతో కళ్ళు కనిపించకుండా, ధృతరాష్ట్రుడిలా సంతాన వ్యామోహంలో పడి అన్ని అనర్థాలకు కారకులు కాకూడదు. నిస్వార్థంతో నిజాయితీగా ఉండి నిండు మనసుతో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే దేవుళ్ళని నమ్మినవాళ్లని భావితరాలు ఎప్పటికీ మర్చిపోవు. "యేన కే నాపి కార్యేణ సతాం హి లోక స్యారాధనం వ్రతం" అని భవభూతి ఉత్తర రామ చరిత్రలో రాముడి నోట పలికిస్తాడు. సత్పురుషులైన వారు ఏదైనా ఒక మంచి పని చేసి ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని దాని అర్థం. నాటి రాచరికపు వ్యవస్థలోనే ప్రజాస్వామ్య విలువలని అంతగా గుర్తించాడు రాముడు. అందుకే అందరూ రామరాజ్యం కావాలని కోరుకుంటారు. రాముడు లాంటి ధర్మ స్వరూపుడైన పాలకుడు ఏ కాలంలోనైనా, ఏ దేశంలోనైనా ఆదరింపబడతాడు. అందుకు కారణం వాల్మీకి చెప్పినట్లు రాముడు బుద్ధిమంతుడు, మృదుభాషి, పూర్వభాషి, మితభాషి, స్మితభాషి, ప్రసన్నవదనుడు, ప్రియంవదుడు, పరాక్రమశాలి, నిరహంకారి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి లక్షణాలున్న పాలకుడు లభిస్తే ప్రజలు ఎంత అదృష్టవంతులో కదా! అలాగే పాలకుడు అవసరమని భావించినప్పుడు ప్రజాప్రయోజనాల దృష్ట్యా కఠినుడుగా వ్యవహరించాలి. కవి చౌడప్ప తన నీతి శతకంలో "అధికారము మెత్తనైనా, అధికారి మెత్తనైనా ప్రజలు అసహ్యించుకుంటారు" అని చెబుతాడు. అలాగే పాలకుడు, చట్టాలు కఠినంగా వ్యవహరించకపోతే పాలన కట్టు తప్పి దేశంలో అరాచకం తాండవిస్తుందని హెచ్చరిస్తాడు చాణక్యుడు. కాబట్టి మంచి వ్యవస్థలో పాలకుడు ప్రధాన పాత్రధారి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భగవంతుడే పాలకుడి రూపంలో ఉంటాడు. ఇది ముమ్మాటికీ నిజం. తల్లి, తండ్రి, గురువుల శిక్షణతో చిన్నతనం నుంచే మంచి ఆలోచన విధానంతో ఎదిగిన మనిషి సమాజంలో ఒక భాగంగా మారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. సమాజానికి అతీతంగా మనిషి బతకలేడు. సమాజంలో తానూ ఒక భాగస్వామి కాబట్టి ఎదుటివారి మనోభావాలను గౌరవిస్తూ ప్రాధాన్యతలను గుర్తించి ప్రేమ, శాంతి, కరుణ లాంటి సద్భావాలతో కూడిన ఒక హృదయంతో మనిషిని మనిషిగా గుర్తించాలి. కుల, మత, ప్రాంతాల కతీతంగా ఆప్యాయతానురాగాలను అందిస్తూ.. అందుకుంటూ సహజీవనం చేసిననాడు అంతకంటే సంతోషం, సౌఖ్యం మనిషికి మరొకటి ఉండదు. సంకుచిత భావాలతో ధిక్కార ధోరణి నవలంబించి సామాజిక స్థాయికి ఆర్థిక అసమానతలు, కుల, మత ప్రాంతాలను కొలమానంగా పరిగణించిన నాడు ఆత్మాభిమానం దెబ్బతిని ఎదుటి వర్గం ప్రజలు తిరుగుబాటు చేస్తారు. ప్రజలలో పరస్పర ప్రేమానురాగాలు, విశాల దృక్పథంతో పరిఢవిల్లిన నాడు శాంతి సామరస్యాలు సమాజంలో బలంగా నెలకొని కట్టు తప్పకుండా ఉంటాయి. విశేషమేమంటే సృష్టిలో ఏ జంతువూ కేవలం వినోదం కోసం సాటి జంతువును హింసించదు. ఆకలితో మాత్రమే ఆ పని చేస్తుంది. కడుపు నిండి కూడా మనిషి మాత్రమే ఎదుటి మనిషిని మానసికంగా, శారీరకంగా రకరకాల ఆలోచనలతో, అసమానతలతో హింసించి వినోదిస్తుంటాడు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ ఆధునిక సమాజంలో కూడా కొందరు పాశవిక ప్రవృత్తి కలిగి, ఆటవిక న్యాయాన్ని అవలంబించి సమాజంలో అశాంతికి, అల్లర్లకు కారణమవుతున్నారు. సమాజం పట్ల సరైన అవగాహన కలిగి మానవత్వంతో ఎదుటి మనిషిని గౌరవించిన నాడు ఏ సమస్యా ఉత్పన్నం కాదు. ప్రజాస్వామ్యరథం గాడి తప్పుతున్న వేళ తిరిగి దాన్ని సరైన బాటలో నడిపించేలా ప్రజల్ని, ప్రభుత్వాధినేతల్ని, కార్యనిర్వాహక సంస్థల్ని జాగృతం చేసి, కార్యోన్ముఖుల్ని చేయడంలో ప్రసార సాధనాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పార్టీలకతీతంగా, నిష్పాక్షికంగా అక్షరాలు పత్రికల్లో కీలకపాత్ర వహించేలా పత్రికాధిపతులు, సంపాదకులు వ్యవహరించాలి. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు, పాలకులకు కనువిప్పు కలిగేలా ఉండాలి తప్ప, తాత్కాలిక స్వప్రయోజనాల కోసం శాశ్వత విలువలకు తిలోదకాలు ఇచ్చి, సంకుచిత ధోరణితో రాజకీయ పార్టీల మైకంలో పడి ఉన్నట్లయితే, వాటి విశ్వసనీయత కోల్పోవడమే కాక ప్రజాస్వామ్యం కూడా ప్రమాదంలో చిక్కుకుంటుంది. చివరికి పాలనావ్యవస్థలో దేశంలో అరాచకశక్తులు పెరిగి సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలలో అస్తవ్యస్త పరిస్థితులు ఏర్పడి అందరికీ అనర్థకారకమవుతుంది. అన్ని రంగాల్లో విలువలు అన్న పదానికే తావు లేకుండా పోతుంది. కనుక దేశం, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా విలువలతో కూడిన సమాజాన్ని చూడాలనుకునే పత్రికలు లేదా ప్రసార సాధనాలు నిజాయితీతో, నిబద్ధతతో వ్యవహరించి తమ బాధ్యతను గుర్తించి ప్రజాస్వామ్యాన్ని పది కాలాలపాటు కాపాడటానికి ప్రయత్నించాలి. ఇలాంటి శుభపరిణామం దేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో రావడానికి ఎంతో దూరంలో లేదని ఆశిద్దాం.

వంకర బుద్ధులు మారవా

ఏదో వంకన కులమతాల కుంపట్లు రాజేసే పనికి పాల్పడవద్దని సర్వోన్నత న్యాయస్థానం చెప్పిన హితవు కూడా ప్రభుత్వాల చెవికెక్కడంలేదు. ఇందుకు ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల పోకడలు నిదర్శనం. కావడ్ యాత్ర సాగే పొడవునా ఆహారం, ఇతర తినుబండారాలు విక్రయించే వ్యాపారులు తమ పేర్లను తెలిపే బోర్డుల్ని ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్ పోలీసు విభాగం జారీ చేసిన హుకుంను మొన్న జూలైలో సుప్రీంకోర్టు నిలిపి వేయగా, దాన్ని వమ్ము చేస్తూ వేరే మార్గంలో అమలు చేయటానికి అక్కడి ప్రభుత్వం పూనుకోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. యూపీని చూసి మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు సైతం వాతలు పెట్టుకున్నాయి. అవి కూడా బీజేపీ ప్రభుత్వాలే. కానీ ఈ మాదిరి ధోరణులకు వ్యతిరేకమని చెప్పే కాంగ్రెస్ నేతృత్వంలోని హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం సైతం ఈ ప్రయత్నమే చేయటం మరింత దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. ఒక మంత్రి తెలిసీ తెలియక ఏదో అన్నారని కాంగ్రెస్ సంజాయిషీ చెబుతున్నా ఆత్మవిమర్శ చేసుకోవటం ఆ పార్టీ బాధ్యత. ఎవరూ కుల మతాలను ఎంచుకుని పుట్టరు. కానీ పుట్టకనుబట్టి వివక్ష ప్రదర్శించే దురాచారం మన దేశంలో రాజ్యాంగం నిషేధించినా కొనసాగుతూనేవుంది. దహనకాండకు దిగే వ్యక్తులను దుస్తుల్ని బట్టి పోల్చుకోవచ్చని అయిదేళ్లక్రితం ప్రధాని నరేంద్ర మోదీ అన్నప్పుడు దుమారం రేగింది. అప్పటికి పౌరసత్వ సవరణ చట్టంపై కొనసాగుతున్న ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. దుస్తులే కాదు... ఇంటిపేర్లూ, పేర్లూ, పేర్లవిచరవుండే తోకలు, తినే తిండి కూడా సమ స్యాత్మకం కావటం వర్తమానంలో ఎక్కువైంది. దీన్నంతటినీ గమనించబట్టే యూపీ పోలీసుల ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. ఇలాంటి ఉత్తర్వులిచ్చే అధికారం పోలీసు విభాగానికిఉండదని చెబుతూనే తోపుడు బండ్లు, ధాబాలు, హోటళ్ల యజమానులు స్వచ్ఛందంగా తమ పేర్లు ప్రదర్శించదల్చుకుంటే అభ్యంతరంలేదని, అయితే బలవంతంగా ఆ పని చేయించరాదని సుప్రీంకోర్టు అప్పట్లో తెలిపింది. ఇప్పుడు ఏకంగా ఆహార భద్రత, ప్రమాణాల చట్టం సవరణ మాటున యూపీ సర్కారు దాన్ని అమలుచేయడానికి పూనుకుంటున్నది. ఆహారంలో కల్తీ జరగకుండా, అపరిశుభ్రత లేకుండా చూడటం తన ఉద్దేశమంటున్నది. హిమాచల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి విక్రమాదిత్య సింగ్ సైతం ఆ బాణీనే వినిపిస్తున్నారు. రాష్ట్రంలో ఇటీవల మతఘర్షణలు చెలరేగటం వెనక ఆహారపదార్థాల విక్రయానికి సంబంధించి బలమైన చట్టం లేకపోవటమే కారణమని ఆయనకు అనిపించిందట! యూపీఏకు ఆవును చేరిస్తే అది ఎన్డీయే అవుతుందని చాన్నాళ్లక్రితం ఎవరో చమత్కరించారు. తమ చాపకిందకు నీళ్లు రాబోతున్నాయని చివరాఖరులో అర్థమయ్యాక హిందూ ఓటు బ్యాంకును కాపాడుకోవటానికి ఆనాటి యూపీఏ సర్కారు వేసిన అనేక పిల్లిమొగ్గలు చూశాకే అలాంటి వ్యాఖ్యా నాలు వినబడ్డాయి. ఆ మన స్తత్వం పార్టీలో ఇంకా సజీవంగా ఉండటంవల్లే విక్రమాదిత్యసింగ్ ఇలా అన్నారా లేక సీఎం రేసులో భంగపడి కేబినెట్ పదవితో సరిపెట్టుకోవటం జీర్ణించుకోలేక వివాదా స్పదంగా మాట్లాడారా అన్నది ఆ పార్టీ తేల్చుకోవాలి. ఆహార విక్రయ దుకాణాల దగ్గర యజ మానుల పేర్లుండాలన్న అంశంలో కమిటీ వేశామని, ఇంతకుమించి ముందుకుపోలేదని కాంగ్రెస్ ప్రతినిధి ఇస్తున్న వివరణ సందేహాలను తగ్గించకపోగా పెంచింది. పార్టీకంటూ ఒక సిద్ధాంతం, విధానం ఉందా లేదా? యూపీ నిర్ణయాన్ని నిర్ణయాన్ని పార్టీ వ్యత